నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
శుక్రవారం 17 మార్చి 2023



అంత్యక్రియలకు ఆర్థికసాయం

నవతెలంగాణ -రాజాపూర్

రాజపూర్ మండలంలోని రంగారెడ్డిగూడ గ్రామములో పెరుమళ్ళ నర్సిములు(63) అనారోగ్యంతో మరణించారు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డికి తెలిపిన వెంటనే బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం ప్రకటించి, అంత్యక్రియల ఖర్చుల కోసం 5000/- రూపాయల ఆర్థిక సాయన్ని యువసేన నాయకుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో కుమార్ రెడ్డి, కృష్ణయ్య, శ్రీను, యాదగిరి, బాబా, భగవంతు, రవి, శేఖర్, పార్టీ నాయకులు, గ్రామస్తులు, యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నవతెలంగాణ- గండీడ్

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక తగిలిస్తున్న ట్రాక్టర్ పట్టుకొని కేసు నమోదు చేసిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై సైదయ్య కథనం ప్రకారం మండలంలోనిసల్కర్ పేట్ గేటు దగ్గర పెట్రోలింగ్ నిర్వహిస్తున్న కానిస్టేబుల్ తెల్లవారుజామునఎలాంటి అనుమతులు లేని ట్రాక్టర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సైతెలిపారు.

పాలమూరులో

పేపర్ లీకేజీ మూలాలు ?

- 9 మంది నిందితుల్లో ఆరుగురు పాలమూరు వాసులే
- కీలక పాత్ర పోషించిన ఎండి పండితు రేణుక
- తమ్ముడి కోసం లీకేజీ చేశానంటూ ప్రచారం

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

టీఎస్‌పీఎస్‌సీ ఏఈ ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంపై రోజురోజుకు కొత్త అంశాలు తెరపైకి వస్తున్నాయి. నిందితుల్లో పాలమూరు జిల్లా గండీడ్ మండల వాసులు ఎక్కువ మంది ఉండటంతో ఈ ప్రశ్నపత్రం లీకేజీ బండారం వనపర్తి జిల్లా నుంచే బయట పడిందని జోరుగా ప్రచారం సాగుతోంది. మొత్తం తొమ్మిది మంది నిందితుల్లో ఆరు మంది మహబూబ్‌నగర్ జిల్లా వాసుల కావడం విశేషం. ఏఈ పరీక్ష జరిగిన రోజు రేణుకతోపాటు మిగతావారు వనపర్తికి వచ్చి పార్టీ చేసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆమె మహబూబ్‌నగర్‌లో నివాసం ఉంటున్నా.. వనపర్తిలోనూ ఓ ఇంటిని అద్దెకు తీసుకున్నట్లు తెలుస్తోంది. పార్టీలో వాటాల పంపకం కుదరకపోవడంతో గొడవ జరిగిందని, అందులోని ఓ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ వ్యవహారం బహిర్గతమైందనే వాదనలు



వినిపిస్తున్నాయి. మరోవైపు ఈ వ్యవహారంపై నిఘా వర్గాలు, ఎస్‌బీ విభాగాలు పూర్తిగా ఆరా తీస్తున్నాయి. నిందితురాలు రేణుక వనపర్తి జిల్లాలోని బుద్దారం ఎస్సీ బాలికల గురుకులంలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు ఆమె ఎక్కువగా సెలవులు పెట్టారు. జనవరిలో 23, 28, 31 తేదీల్లో, ఫిబ్రవరిలో 1, 4వ తేదీ నుంచి 8వ తేదీ వరకు, 24వ తేదీ ఆమె సెలవులో ఉన్నారు. మార్చిలో 4, 5, 10, 11, 12, 13 తేదీల్లో సెలవు తీసుకున్నది. తమ్ముడి పరీక్షలతోపాటు తమ బంధువు చనిపోయాడనే కారణాలతో ఆమె సెలవు తీసుకున్నట్లు సమాచారం. ఈ సమాచారం కూడా వాట్సాప్ ద్వారానే ఆమె ఇచ్చారు. ఎక్కువగా సెలవులు తీసుకోవడంపై గురుకుల విద్యాలయం ప్రిన్సిపల్ కూడా ఆమెను మందలించింది. అనేక సార్లు ప్రిన్సిపల్ ఫోన్లు చేసినా ఆమె నుంచి స్పందన రాలేదు. మరోవైపు ఈ కేసులో నిందితుడిగా ఉన్న ఆమె తమ్ముడు రాజేశ్వర్ టీటీసీ పూర్తి చేశారు. ఏఈ ప్రశ్నపత్రంతో తమ్ముడికి ఏం సంబంధం ఉంది? ఆయన వేరే యూనివర్సిటీ నుంచి బీటెక్ పట్టా తీసుకుని ఏమైనా పరీక్షలు రాశారా? అన్న కోణాల్లో కూడా పోలీసులు విచారణ చేస్తున్నట్లు తెలిసింది.

మొదటి నుంచి రేణుక పై అనుమానాలు



రేణుక మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం పగిడియాల గ్రామం పంచుకుల తండా చెందినది. రేణుక భర్త డాక్యానాయక్. ఇతను టెక్నికల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈమె తల్లి లక్ష్మీబాయి మన్యం తండా సర్పంచిగా ఉన్నారు. ఈమె సోదరులు రాజేశ్వర్ నీలేష్ నాయక్ శ్రీనివాస్ రాజేందర్ నాయక్ సమీప బంధువులు సైతం ఈ కేసులో ఇరుక్కున్నారు. పదవ తరగతిలో ఫెయిల్ అయి ఓపెన్ ద్వారా పాస్ అయ్యి ఆ తర్వాత హిందీ విద్వాన్ చదివారు. 10 లో ఫెయిల్ అయిన వ్యక్తి గురుకుల పాఠశాలలో ఉద్యోగం పొందడం పట్ల అప్పట్లో అనేక విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా తక్కువ పరిమితి కలిగిన మహిళ టిఎస్పిఎస్సి సిబ్బందిని ఎలా ప్రభావితం చేయగలిగారు. ఈమెతో ఎవరెవరికి సంబంధాలు ఉన్నాయి. హైదరాబాదుకు తరచుగా వెళుతూ ఎవరెవరిని కలిసేవారు అన్న అంశాలపై ఆరా తీస్తే ఇంకా అనేక విషయాలు బయటకు వస్తాయి.

తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ ఏ సంచలనం జరిగిన దాని మూలాలు పాలమూరులో ప్రత్యక్షమవుతున్నాయి. గతంలో పెట్రోల్ పోసి నిప్పంటించిన దిశ కేసు మొదలుకొని నేడు ఏఈ పరీక్ష పత్రము లీకేజీ దాకా పాలమూరు లేనిదే గతంలో చోటు చేసుకోవడం లేదు. అవినీతి మొదలుకొని నల్ల మన్ను దాకా మాఫియాగా మారి అడ్డంగా దోచుకుంటున్నది పాలమూరులోనే. మూడు రోజులుగా జిల్లాలో చర్చనీయాంశంగా మారిన ఏఈ ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారం పాలమూరుకు చుట్టుకున్నది. రాపోటు స్టూడెంట్ ఓపెన్ డిగ్రీ ద్వారా పట్టా పొంది హిందీ టీచర్ గా నియమించబడి పేపరు లీకేజీ వ్యవహారాన్ని నడిపిన రేణుక పాలమూరు వాసి కావడం చర్చనీయాంశమైంది. ఇప్పటివరకు జరిగిన పేపర్ లీకేజీ వ్యవహారాల్లో బాయటి ప్రమేయం ఉండేది. ఇప్పుడు విద్యారంగ సంస్థలకు చెందిన వ్యక్తులే ప్రముఖ పాత్ర ఉండటం వల్ల తీవ్ర చర్చకు వచ్చాయి.

టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్దన్ రెడ్డితక్షణమే రాజీనామా చేయాలి.

ఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ పై సిబిసిఐడితో సమగ్ర విచారణ జరిపించాలి. మన రాష్ట్రంలో వేలాది మంది నిరుద్యోగులు పబ్లిక్ సర్వీస్ కమిషన్ పట్ల నమ్మకం కోల్పోయారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగి నెట్వర్క్ మేనేజర్ రాజశేఖర్ బిజెపి కార్యకర్త అని రాజకీయ కోణంలోనూ దీనిపై సిబిసిఐడితో విచారణ జరిపించాలి. నిష్పక్షపాతంగా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలి. విద్యార్థి సంవత్సరం కోల్పోయిన వారికి ప్రభుత్వము జవాబుదారీగా ఉండాలి. లేనిచో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతాం.

కమ్మరి ప్రశాంతి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మహబూబ్‌నగర్

ఐకేపీ, వీవోఏ సమ్మెకు సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఐకేపీ, వివో ఏలు తమ సమస్యలు పరిష్కరించాలని గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం లో నిర్వహిస్తున్న సమ్మెకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు పాల్గొని సంఘీభావం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకెపి, వివోఏ లను ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలి తెలంగాణ రాష్ట్రంలో సెర్ప్ సంస్థలలో గత 20 సంవత్సరాలుగా గ్రామీణ స్థాయిలో 17965 మంది వివోఏలు పనిచేస్తున్నారని. గ్రామీణ ప్రాంతాలలో ఉండే నిరుపేద మహిళలను ఆర్థికంగా సామాజికంగా ఎదగడానికి ఎంతో కృషి చేస్తున్నారు. మీరు చేస్తున్న సమ్మె 16, 17, 18 సమ్మెకు సీపీఐ(ఎం) పూర్తిగా మద్దతు ఉంటుందన్నారు. వివోఏ సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి ఉద్యోగ భద్రత కల్పించి. కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాద బీమా సాధారణ మరణం ఆరోగ్య బీమా సౌకర్యాలు కల్పించాలని,సెర్ప్ ఐడి కార్డులు ఇవ్వాలి. మహిళా సంఘాలకు సభ్యులకు ఐదు లక్షల బీమా సౌకర్యం కల్పించాలి. మహిళ సంఘాలకు బ్యాంకు బి ఎల్ ఆర్,శ్రీనిధి విఎల్ఆర్ డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కార్యదర్శి వర్గ సభ్యులు బి చంద్రకాంత్ ,సీపీఐ(ఎం) జిల్లా నాయకుడు జి రాజ్‌కుమార్ లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 5న చలో ఢిల్లీ



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో ఏప్రిల్ 5వ తేదీన చలో ఢిల్లీ గోడ పత్రికను గురువారం సిఐ టియూ జిల్లా అధ్యక్షుడు దీప్లా నాయక్ విడుదల చేయడం చేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి ఎనిమిది సంవ త్సరాల కాలంలో ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని కూడా పెట్టు బడుదారులకు అప్పజెప్పి ఈరోజు దేశంలో కార్మికులు, కర్షకులు, పేద ప్రజలు, జీవించలేని పరిస్థితికి తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వం విధానాలకు, నిరసనగా చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్మికుల హక్కులను, చట్టాలను, మారుస్తూ యాజమాన్యాలకు ప్రయోజనం కలిగించే విధంగా చట్టాలు చేస్తూ, కార్మికులకు శ్రమను యజమానులకు దోచిపెడతా ఉన్నారని ఆరోపించారు. ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, ఏప్రిల్ 5న ఢిల్లీలో 30 లక్షల మందితో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలను నిర్వహిస్తామన్నారు.

విద్యార్థులకు టై,బెల్టులందజేత



నవతెలంగాణ హన్వాడ

మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రాష్ట్ర మంత్రివర్యులు వి శ్రీనివాస్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా ఉపసర్పంచ్ గంగాపూర్ యాదవ్ టై బెల్టులు జెడ్పీటీసీ విజయనిర్మల రమణారెడ్డి స్థానిక సర్పంచ్ రేవతి సత్యం అంద జేశారు. ఈ సందర్భంగా గంగపురి యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు నిరుపేద కుటుంబం నుండి వచ్చిన వారన్నారు. వారికి తన వంతుగా చిన్న సహాయం చేశామన్నారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి ప్రోత్సాహకాలు అందిస్తే వారికి చదువు పట్ల ఆసక్తి కలుగుతుందన్నారు. వారిలో ఆత్మ స్థాయిలో పెరుగుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల పేద విద్యార్థులకు ఎంత ఉపయోగకరమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజ్,టీఆర్ఎస్‌నాయకులు యాదయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ టౌన్ షిప్పులు మరింత అభివృద్ధి :కలెక్టర్

మహబూబ్ నగర్ : సారిక టౌన్షిప్ మరియు పోతుల మడుగు టౌన్ షిప్‌లు రాబోయే కాలంలో మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ అన్నారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని బాదం రామస్వామి ఆడిటోరియంలో అమిస్తాపూర్ వద్దనున్న సారిక టౌన్షిప్ అలాగే భూత్పురు మండలం పోతులమడుగు టౌన్ షిప్ ల లోని ఖాళీ ప్లాట్ లకు నిర్వహించిన బహిరంగ వేలం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ రెండు టౌన్షిప్లలోని లేఔట్లు హెచ్ఎండిఏ మరియు మహబూబ్ నగర్ జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో రూపొందించామని తెలిపారు. ఈ రెండు టౌన్షిప్లలో ప్లాట్లు తీసుకున్న వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ముఖ్యంగా ఈ రెండు టౌన్షిప్ లు అనతి కాలంలోనే బాగా అభివృద్ధి అయ్యేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు.కూత వేటు దూరంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం, 44 వ జాతీయ రహదారి ఉండడం, అదేవిధంగా ధరలు కూడా అందరికీ ఆమోదయోగ్యాంగా ఉన్నాయన్నారు. అందువల్ల మహబూబ్ నగర్ పట్టణంతో పాటు, చుట్టుపక్కల వాళ్ళు కూడా ఈ బహిరంగ వేలంలో పాల్గొని ప్లాట్లను తీసుకోవచ్చని ఆయన అన్నారు. ఎవరైనా ప్లాట్ మొత్తాన్ని చెల్లించ లేనట్లయితే బ్యాంకు లోన్ కూడా తీసుకోవచ్చని, బ్యాంకులు కూడా ముందుకు వచ్చి లోన్లు ఇచ్చేందుకు బహిరంగ వేలం దగ్గరే ఉన్నారని ఆయన తెలిపారు.ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన



పోతులమడుగు టౌన్షిప్ లో నిర్వహించిన వేలంపాటలో ప్లాట్లు పొందిన వారికి ప్లాట్ కేటాయింపు ప్రొసీడింగును అందజేశారు. అంతకుముందు గృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వైద్యం భాస్కర్ మాట్లాడుతూ ఈనెల 16 ,17 ,18 తేదీలలో సారిక టౌన్షిప్ మరియు పోతులమడుగు టౌన్ షిప్ ల లోని ప్లాట్లకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సారిక టౌన్షిప్ లో మిగిలిపోయిన 96 ప్లాట్లు, పోతుల మడుగు టౌన్షిప్ లోని 160 ప్లాట్లకు వేలం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇవన్నీ అందరికీ ఆమోదయోగమైన ధరలలో లేఔట్లు అభివృద్ధి చేశామని, ఈ వేలంపాటలో పాల్గొని ప్లాట్లను సొంతం చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి ఇచ్చే రుణంపై ఎస్‌బిఐ నుండి విశ్వనాథం వివరించగా, ఈ కార్యక్రమంలో హన్వాడ తహసిల్దార్ భక్యా శ్రీనివాసులు, నవాబ్ పేట్ తహసిల్దారు రాజేందర్ రెడ్డి ,కలెక్టర్ కార్యాలయ ఏఓశంకర్,ఈ సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ విజయవంతం చేయండి



నవ తెలంగాణ -జడ్చర్ల

కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వచ్చేనెల మజ్దూర్ కిసాన్ సంఘర్ష ఆధ్వర్యంలో చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు దిప్లా నాయక్ అన్నారు. గురువారం జడ్చర్ల పట్టణంలో మజ్దూర్ కిసాన్ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన బైక్ ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం గత ఎనిమిదేళ్లుగా దేశంలో అమలు చేస్తున్న కార్పొరేట్ మతోన్మాద అనుకూల విధానాలను రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తక్షణం విరమించుకోవాలని అన్నారు. అఖిల భారత సంఘాల పిలుపులో భాగంగా రాష్ట్రంలో సీఐటీయూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘాలు గ్రామస్థాయి నుండి మండల జిల్లా కేంద్రాల వరకు ఫిబ్రవరి మార్చి నెలలో విస్తృత ప్రచారం జరిపి ఏప్రిల్ 5న చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పోలే జగన్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య రైతు సంఘం మండల నాయకులు నాగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి సాయిలు, శ్రీశైలం, రాము, తిరుపతి, వెంకటయ్య పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

మిడ్జిల్ : మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశం మందిరంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సాయి లక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీటీసీలు సర్పంచులు మండల శాఖల అధికారులందరూ పాల్గొనాలని తెలిపారు.

మెనూ ప్రకారంగా మధ్యాహ్న భోజనాన్ని అందించాలి



నవ తెలంగాణ -మిడ్జిల్

ప్రభుత్వం అందిస్తున్న మెను ప్రకారంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు భోజనాన్ని అందించాలని మండల విద్యాధికారి మంజుల దేవి ఒంట ఏజెన్సీలకు సూచించారు. గురువారం మండలంలోని బోయినపల్లి గ్రామంలోనీ ప్రభుత్వ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాజరు పట్టికలను, రికార్డులను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు సమయపాలన పాటించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యను బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అధ్యాపకులు చెప్పే పాఠాలను విద్యార్థులు శ్రద్ధగా వెంటనే పరీక్షలలో మంచి మార్కులు సాధిస్తారని విద్యార్థులకు సూచించారు.

ఆర్థిక సాయం అందజేత



బాలానగర్ : రాజాపూర్ మండలంలోని కుచ్చర్ కల్ గ్రామానికి చెందిన పురుగుల నర్సింహులు కూతురు శ్రీలత వివా హానికి ఎమ్మెల్యే .సి. లక్ష్మారెడ్డితరుపున రూ. 10వేల ఆర్థిక సహాయం గురువారం అందించారు.కార్యక్రమంలో సర్పంచ్ సుధా రాణి ఆనంద్ గౌడ్, వార్డుసభ్యులు రాములు, రాజు,రాజు గౌడ్, పార్టీ మహిళా నాయకురాలు బాలమ్మ అనంతమ్మ పార్టీ సీని యర్ నాయకులు నందిగామ పాండు, చెన్నయ్య పార్టీ యూత్ వింగ్ ఉపాధ్యక్షుడు శ్రీహరీ, శ్రీకాంత్, రాఘవేందర్, యువసేన సభ్యు లు,తదితరులు పాల్గొన్నారు.

'నిరుద్యోగుల పక్షాన ప్రశ్నిస్తే జైళ్లకు పంపుతారా '

మిడ్జిల్ : పేపరు లీకేజీ చేసి నిరుద్యోగులతో చెలగాటమాడుతున్న టిఆర్ఎస్ ప్రభుత్వానికి తెలంగాణ నిరుద్యోగులు తగిన బుద్ధి చెబుతారని ప్రశ్నించే వారిని జైలుకు పంపుతారని యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె తిరుపతి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. గురువారం మండల కేంద్రంలో జడ్చర్ల కల్వకుర్తి ప్రధాన రహదారిపై బీజేపీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతరం రాస్తారోకో ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు భాను ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ రాజేశ్వర్, మండల అధ్యక్షులు కావలి నరేందర్, బీజేవైఎం మండల అధ్యక్షులు కావలి శ్రీశైలం,నాయకులు రామకృష్ణ నరేష్ చారి, విష్ణు ,భీమయ్య ,పట్నం జంగయ్య ,మల్లేష్ ,మహేష్,నాగేష్ కుమార్ ,లక్పతి నాయక్ ,నరేష్ నాయక్ ,శివ సురేష్ నాయక్ ,యాది, అరవింద్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ, వీవోఏలకు కనీస వేతనం రూ. 26 వేలివ్వాలి

మహబూబ్ నగర్ : రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల్లో పనిచేస్తున్న ఐకెపి వివో ఏ లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు టోకెన్ సమ్మె నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఐకెపి ఉద్యోగుల సంఘం సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మార్చి 16 ,17, 18 తేదీల్లో టోకెన్ సమ్మెకు పిలుపు ఇచ్చారని తెలిపారు . మొదటి రోజు టెంట్ వేసుకొని సమ్మె శిబిరం ప్రారంభించామన్నారు. ఆయన ప్రసంగిస్తూ ఐకెపి వివో ఏ లను సేర్పు ఉద్యోగులుగా గుర్తించాలని. కనీస వేతనాలు 26,000వేలు అమలుపరచాలని .సెరూపు నుండి ఐడి కార్డులు గుర్తింపు కార్డులు, డ్రస్సులు ఇవ్వాలని ఆన్లైన్ పద్ధతిని ఉపసంహరించాలని ఆయన డిమాండ్ చేశారు .సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళా గ్రూపులు ఏర్పాటు చేసి మహిళలు స్వయం సమృద్ధిగా ఎదగడానికి, ఆర్థిక తోడుపాటుగా బ్యాంకుల నుండి రుణాలు ఇప్పిస్తూ తిరిగి రుణాలను కట్టిపిస్తూ.మహిళ సంఘాలను నిర్మిస్తూ క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తున్న ఐకెపి వివో ఏ ఉద్యోగులను ప్రభుత్వం సవతి ప్రేమ చూపిస్తుందని ఆయన విమర్శించారు .సమ్మె శిబిరాన్ని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. రాములు సందర్శించి మద్దతుగా మాట్లాడుతూ అభివృద్ధి అంటే ఫ్లై ఓవర్లు, రోడ్లు ,పెద్ద పెద్ద భవనాలు కావని ప్రజలకు అవసరమైన కనీస వేతనాలు ఆరోగ్యం విద్య





,వైద్యం ముఖ్యమన్నారు. చేపట్టిన సమ్మెకు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని తెలిపారు. ఏఐపిఎస్ఓ ఐపోస్ ప్రపంచ శాంతి సంఘీభావ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రామ్ రెడ్డి ప్రసంగిస్తూ ఐకెపి వివో ఏలకు కనీస వేతనాలను అమలు కాకపోవడం దుర్మార్గం అన్నారు. ప్రభుత్వాలు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకపోవడం వల్ల సరైన ఆహారం లేక పోషకాహార లోపంతో బాధలు పడుతున్నారని, విద్యా వైద్యం పెరిగిన ధరల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తెలంగాణ ఐకెపి వివో ఏ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంజుల, రమేష్ లు మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో 10,000వేలు ఇస్తామని ప్రభుత్వం మోసం చేసిందని కేవలం రూ 3900 వేతనం ఇస్తూ శ్రమ దోపిడీకి పాల్పడుతుందని ,ఆన్లైన్ పని వల్ల తీవ్ర మానసిక ఇబ్బందులకు గురై వివో ఏలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని .తక్షణమే జీతాలు పెంచి ప్రభుత్వము చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. సీఐటీయూ పట్టణ నాయకులు రాజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షురాలు వర్షా బేగం, కృష్ణ, కే అంజనేయులు ,భీమయ్య, రమేష్ ,సంతోష్ ,సునీత, వెంకటయ్య, సరిత, దేవమణి తిరుపతమ్మ ,అలివేలు తదితరులు పాల్గొన్నారు సమ్మె కంటిన్యూగా 17వ తేదీ పట్టణంలో భిక్షాటన .18వ తేదీ టిటిడి కళ్యాణమండపం నుండి కలెక్టరేట్ కు పాదయాత్రగా చేరుకొని వినతిపత్రం ఇస్తామని వారు తెలిపారు

'మహిళా సాధికారతలో ముందుంటా '



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

శాంతా నారాయణ గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, భవిష్యత్తులోనూ మరింత విస్తృతంగా తమ కార్యక్రమాలు కొనసాగుతాయని ట్రస్ట్ చైర్ పర్సన్ శ్రీహిత తెలిపారు. గురువారం మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా సెయింట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక రాయల్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మహిళల నైపుణ్య శిక్షణ శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. మంత్రి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున హాజరైన మహిళలను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు... మహిళా సాధికారత కోసం సమాజంలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. తమ తండ్రి మంత్రి శ్రీనివాస్ గౌడ్ పుట్టిన రోజు సందర్భంగా సెయింట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక మహిళలకు ఉద్యోగాలను కల్పించే విధంగా 100 రోజుల నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమైన విషయమని తెలిపారు. వందరోజుల నైపుణ్య శిక్షణ అనంతరం వారి విద్యార్హతను బట్టి చక్కని ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టినందుకు సెయింట్ ఫౌండేషన్ చైర్మన్ అయిన పద్మశ్రీ బి.వి.ఆర్ మోహన్ రెడ్డికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో చేపట్టే ఏ కార్యక్రమానికైనా తమ ట్రస్ట్ నుంచి పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ వందరోజుల నైపుణ్య శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు తమ సొంత కాళ్లపై నిలబడి కుటుంబానికి అండగా నిలబడేలా స్వయం సమృద్ధి సాధించాలన్నారు. కార్యక్రమంలో సెయింట్ ఫౌండేషన్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఇంచార్జి ప్రతిన్య, ఎంవీఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె పద్మావతి, ప్రభుత్వ బాలికల ఐటిఐ ప్రిన్సిపల్ వేమారెడ్డి, టీఎంఐ ప్రాజెక్ట్ టీం లీడ్ హేమలత రామకృష్ణన్, సెయింట్ ఫౌండేషన్ సిఎస్ఆర్ హెడ్ కృష్ణదీవి తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జనార్దన్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ మహబూబ్ నగర్

టీఎస్ పీఎస్సీ కార్యాలయం కమీషన్ చైర్మన్ తక్షణమే రాజీనామా చేయాలని,సిట్ తో కాకుండా సిబిసిఐడితో విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ డిమాండ్ చేశారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఏవో శంకర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ,పేపర్ లీకేజీపై సీబీసిఐడీతో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్. చేశారు.కాన్ఫిడెన్షియల్ విభాగంలోకి ఇతర సెక్షన్లలో డ్యూటీ చేసే వ్యక్తులు,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎలా ప్రవేశించారో,యూజర్ ఐడీ,పాస్ వర్డ్ లు వారి చేతికి ఎలా వచ్చాయో,అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ పులిదిండి ప్రవీణ్ కుమార్ మరియు నెట్వర్క్ మేనేజర్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి రాజశేఖర్ రెడ్డి ల పాత్రపై పూర్తి స్థాయి దర్యాప్తు చేయాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో వేలాది నిరుద్యోగులు పబ్లిక్ సర్వీస్ కమీషన్ పట్ల నమ్మకం కోల్పోయారనీ,వేల రూపాయలు కోచింగ్ సెంటర్లలో వెచ్చించి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువత తీవ్ర మానసిక ఒత్తిడికి గురౌతున్నారనీ అన్నారు.,టీఎస్ పీఎస్సీ చైర్మన్ జనార్ధన్ రెడ్డి ఈ ఘటనకు భాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని కోరారు.కమీషన్ సభ్యులందరి పైనా విచారణ చేపట్టాలని తెలంగాణ నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని,అవసరమైతే కొత్త కమీషన్ వేయాలనీ, ప్రస్తుత కమీషన్ రద్దు చేయాలని కోరారు.తెలంగాణ నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు నందు, భాను, రాము, తదితరులు పాల్గొన్నారు.

వెలుగొమ్ములకు బస్సులు నడుపాలి

నవతెలంగాణ-మిడ్జిల్

కల్వకుర్తి డిపోకు చెందిన బస్సు వెలుగోముల టు జడ్చర్లకు గతంలో నడిపేవారని గత మూడు నెలల నుంచి బస్సు లేక విద్యార్థులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులతో కలిసి గురువారం ఎంపీడీవో సాయి లక్ష్మికి ఉప తాహసీల్దార్ గీతారెడ్డికి బిజెపి నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. మిడ్జీలు నుంచి కడ్తల్ వరకు కల్వకుర్తి డిపో నైట్ ఆల్ బస్సు గతంలో మిడ్జిల్ నుంచి నడిపే వారని గత మూడు నెలల నుంచి బస్సు లేక వేముల మసుగుల్లపల్లి గ్రామాలకు చెందిన విద్యార్థులు ప్రజలు పాఠశాలకు కళాశాలకు వెళ్లడానికి ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పల్లె తిరుపతి, లాలు, పర్వతాలు ,భీమయ్య ,నరేష్, వెంకటరెడ్డి, లక్పతి, విష్ణు ,సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

టీచర్‌ను తొలగించాలి : ఏఐఎస్‌ఎఫ్



వనపర్తి : వనపర్తికి టీఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రం లీకేజీ మరకంటించిన ఉపాధ్యాయిని రేణుకను ఉద్యోగం నుంచి శాశ్వతంగా తొలగించాలని ఏఐఎస్‌ఎఫ్ వనపర్తి డివిజన్ కార్యదర్శి గోకం వంశీ డిమాండ్ చేశారు. గురువారం వనపర్తి సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతమెన్నడు రాష్ట్రంలో వనపర్తికి ఇంతటి చెడ్డ పేరు రాలేదన్నారు. ఉపాధ్యాయినిగా బాధ్యతాయుత స్థానంలో ఉండి, పేపర్ లీకేజీ అక్రమాలకు పాల్పడం తగదన్నారు. పేపర్ను అభ్యర్థులకు లక్షలకు అమ్ముకోవడమే గాక, వనపర్తిలోనే ఆ ప్రశ్న పత్రం ఆధారంగా పరీక్షలకు అభ్యర్థులను సిద్ధం చేయటం విచిత్రంగా ఉందన్నారు. పరీక్షల్లో పిల్లలు తప్పు చేస్తే దండించవలసిన స్థానంలో ఉండి, ఆమె పేపర్ లీక్ చేయటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమెకు టీచరుగా కొనసాగే అర్హత లేదని అన్నారు. పిల్లలకు విలువలు ఎలా నేర్పుతారని ప్రశ్నించారు. టీఎస్పీఎస్సీలో ప్రశ్నాపత్రాలు లీక్ చేసిన, విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటివి పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి విజయ్, నాయకులు ప్రసాద్, భానుసాగర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ఎమ్మెల్సీ

నవతెలంగాణ - వనపర్తి



తెలంగాణ శాసనమండలి సభ్యులుగా ఎన్నికైన చల్లా వెంకట్రామ్ రెడ్డి హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని గురువారం మర్యాపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చల్లా వెంకట్రాంరెడ్డికి మంత్రి నిరంజన్‌రెడ్డి స్వీట్ తినిపించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వ రంగసంస్థల ప్రైవేటీకరణ ఆపాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు

నవతెలంగాణ - వనపర్తి

కేంద్రప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం మోడీ ప్రభుత్వం ఆపాలని జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కార్యాలయంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్మిక కర్షక సంఘర్ష ర్యాలీ జయప్రదం చేయాలని వనపర్తి మండల సదస్సు గోపాలకృష్ణ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సదస్సుకు ఆయన ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా కార్యదర్శి , తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేశ్వర చారి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలన్నారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలన్నారు. రైతులకు పంటకు మద్దతు ధర పెట్టుబడి ఖర్చులు పోను 50 శాతం అదనంగా స్వామి నాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం ఇస్తామని హామీ ఇచ్చిన మోడీ అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కూలీలకు రోజు కూలి రూ.600 ఇవ్వాలని , 200వందల రోజుల పాటు పని కల్పించాలని అన్నారు. మున్సిపల్ , పట్టణాలకు ఉపాధి హామీని విస్తరించాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాల సమస్య పరిష్కారం చేయాలన్నారు. డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలన్నారు.ఇంటి స్థలం లేని వారికి స్థలం ఇచ్చి ఇండ్లు నిర్మాణానికి ఐదు లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలను తగ్గించాలన్నారు. సంపన్నులపై సంపద పన్ను వేసి పేదలపై పన్ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, ఏ.కృష్ణయ్య. జ్యోతి. తదితరులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

పెబ్బేరు : కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ .. కార్మిక చట్టాలను కేంద్రప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ప్రజాసంఘాల నాయకులు విమర్శించారు. గురువారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ, రైతు సంఘాల ఆధ్వర్యంలో శ్రీరంగాపూర్ మండల సదస్సు శాంత బాయి అధ్యక్షతన జరిగింది.ఈ సదస్సులో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు , తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డీ.బాల్ రెడ్డి హాజరై



వనపర్తిలో..

మాట్లాడారు.బీజేపీ రెండోసారి అధికారంలో వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగసంస్థలను ప్రైవేటీకరించి నిరుద్యో గులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేకుండా చేసిందని విమర్శించారు. అసంఘటిత. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ బేసిక్ మీద పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, తదితర సమస్యలపైఅనేక దఫాలుగా ఆందోళనలు, పోరాటాలు చేసిన కేంద్రప్రభుత్వం నిమ్మకు నేరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని ఎద్దేవాచేశారు. దేశంలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీ ప్రభుత్వానికి తగిన విధంగా గుణపాఠం చెప్పేందుకు మార్చి 18 నుంచి మండలంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 5న చేపట్టనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు లక్ష్మన్న , ఆశా వర్కర్ల మండల అధ్యక్షుడు కల్పన, శ్రీలత, పుష్ప అంగన్వాడీ యూనియన్ నాయకులు మంజుల, కవిత, గ్రామపంచాయతీ యూని యన్ నాయకులు పుల్లన్న , రామస్వామి, ఎల్లయ్య , రాము డు, విరాట్ పాల్గొన్నారు.



పెబ్బేరులో..



దరఖాస్తు గడువు పొడిగింపు

వనపర్తి /వనపర్తిరూరల్ : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాలు ఐదవ తరగతిలో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 20వ తేదీ వరకు పొడిగించినట్లు సాంఘికసంక్షేమ గురుకులాల ఆర్ సీ ఓ కే.వనజ తెలిపారు. దరఖాస్తు చేసుకోని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు 5వ తరగతిలో ప్రవేశం కొరకు ప్రవేశ పరీక్ష రాయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 23న నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.

రికార్డుల తనిఖీకి అధికారుల గైర్హాజరు

చిన్నంబావి : మండలంలోని పెద్దదగడ గ్రామం పంచాయతీ రికార్డుల తనిఖీ నిమిత్తం ఆర్టీఐ చట్టం ప్రకారం తనిఖీ కోరగా.. సంబంధిత పంచాయతీ రాజ్ అభివృద్ధి అధికారి, గ్రామ పంచాయతీ కార్యదర్శి గురువారం తనిఖీకి అధికారులు సమ్మతించారు. రికార్డుల తనిఖీ నిమిత్తం ఆర్టీఐ కార్యకర్తలు పంచాయతీ కార్యాలయానికి చేరుకోగా పంచాయతీ అధికారులు గైర్హాజరై తనిఖీలకు రికార్డులు అందుబాటులో లేకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం, పెద్దదగడ గ్రామపంచాయతీ కార్యదర్శి పిలుపు మేరకు రికార్డుల తనిఖీలకు హాజరైన కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సభ్యులకు ఊహించని విధంగా స్థానిక ధికారులు గైర్హాజర్ కావడం విశేషం. ఆర్టీఐ ప్రచార కార్యక్రమంలో భాగంగా సీసీఆర్ సంస్థ వివిధ గ్రామాలలో రికార్డు తనిఖీలను చేపట్టి ప్రజలకు చట్టంపై అవగాహన చేపడ్తూ..గ్రామాలలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను బహిర్గతం చేస్తూ అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. అందులో బాగంగా రికార్డు తనిఖీలకు రమ్మని ఆహ్వానించిన పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ కార్యాలయంలో అందుబాటులో లేకపోవడం గమనార్హం. ఈ విషయంపై ఎంపీడీవోను వివరణ కోరగా కార్యదర్శి శిక్షణ కోసం హైదరాబాద్‌కు వెళ్లాడని, మీకుమళ్లీ ఇంకో తేదీని కేటాయించడం జరుగుతుందని, మళ్లీ తిరిగి రావాలని పొంతలేని సమాధానం ఇచ్చారు. తప్పు తేదీలు ఇచ్చిన కార్యదర్శిపై తగిన చర్యలు తీసుకో వాలన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాసెక్రెటరీ చారకొండ బాబు, కర్నూలు జిల్లా సెక్రెటరీ గాడి దేవ రాజు, వనపర్తి జిల్లా సెక్రటరీ గొల్లబోయ ఆంజనేయులు ,సీసీఆర్ సంస్థ సభ్యులు యెహెూన్, పుట్టపాగవిష్ణు, బొల్లి రాజు, కుర్మన్న, రామచందర్ యాదవ్, రాఘవాచారి, ప్రసాదు పుట్టపాగ, విక్రమ్,గడ్డం వినోద్ పాల్గొన్నారు.



ముమ్మరంగా బ్రిడ్జి నిర్మాణ పనులు

కొత్తకోట : మండలంలోని అప్పరాల ఊకచెట్టు వాగు పై బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి రూ.5 కోట్ల 20 లక్షలు మంజూరు చేయించారు. గురువారం మధ్యాహ్నం అప్పరాల బ్రిడ్జి నిర్మాణపు పనులను బీఆర్ఎస్‌నాయకులు పరిశీలించి.. వీలైనంత తొందరలో పనులను పూర్తిచేయాలని కాంట్రాక్టర్కు సూచించారు. బ్రిడ్జి పనులు పూర్తయితే అప్పరాల మీదుగా ఆత్మకూర్‌కు తక్కువ సమయంలో వెళ్లవచ్చనీ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి, పామాపూరం సింగిల్ విండో చైర్మన్ వాసుదేవా రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ దేశి వెంకటేష్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గిన్నే కొండారెడ్డి, మాజీ ఎంపీటీసీ ఉమా మహేశ్వర్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్ పద్మ అయ్యన్న, సర్పంచ్ హిమ బిందు శంకర్ , రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణయ్య సాగర్,అక్షంతురెడ్డిలు ఉన్నారు.

పామాపురంలో స్వపరిపాలన దినోత్సవం



కొత్తకోట : మండలంలోని పామాపురం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యా ర్థులు గురువారం ఘనంగా నిర్వహి ంచారు. డీఈఓగా భార్గవి, ఎంఈఓగా పల్లవి, హెచ్ ఎంగా కావేరిలు వ్యవహ రించారు. వీరితో పాటు సహ ఉపాధ్యాయులుగా బ్లెస్సిక, అక్షిత, ఈశ్వరి, గాయత్రి, గణేష్ ,దినేష్ ,చిత్ర, శివలు వ్యవహ రించారు. ఈ సందర్భంగా పాఠ శాల ప్రధానోపాధ్యాయులు కే. లక్ష్మయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యా ర్థులకు బోధించారని పేర్కొన్నారు.విద్యాబోధనలో ప్రతిభ కనబర్చిన విద్యార్థు లకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సహ ఉపా ధ్యాయుడు శరత్ కుమార్, ఉపాధ్యాయినులు పృథ్వీమాత ,నుస్రత్ బేగం, గంగమ్మలు తదితరులు పాల్గొన్నారు.

డీ-8 కాల్వ భూముల సర్వే



పాన్‌గల్ : మండలంలోని మాధవరావుపల్లి గ్రామంలో ఈఎంజేఆర్ 6 డీ-8 కాలువలో భూములు కోల్పోయిన రైతులు దాదాపు 135 మంది రైతులు ఉన్నారు. ఇందులో గత ఆరు సంవత్సరాల కిందట కాల్వ తవ్వి భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారంపై గతంలో పాలించిన నాయకులు కాల్వను అసంపూర్తిగా తవ్వి రైతులకు నష్టపరిహారం ఇప్పించ లేదు. కొల్లాపూర్ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి దృష్టికి బీ సుబ్బయ్య యాదవ్ ఎంపీటీసీల ఫోరం వనపర్తి జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి కాల్వలో 80 ఎకరాలు భూములు , 265 మామిడి చెట్లు డీ-8 కాలువలో భూములు కోల్పోయారు. రైతులందరికీ నష్టపరిహారం ఇప్పించా లని వీ సుబ్బయ్యయాదవ్ ఎమ్మెల్యేను కోరడంతో ఎమ్మెల్యే ఆదేశం మేరకు..గురువారం జిల్లా సర్వేర్లు మాధవరావు పల్లి గ్రామానికి చేరుకున్నారు. ఇందు లో సర్వేర్లు అబ్దుల్ అహ్మద్, మైనుద్దీన్ భూపరిపాలన శాఖ ప్రత్యేక తాహసీ ల్దార్ మల్లికార్జున్, కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ ఇరిగేషన్ ఏఈ వెంకటేష్ యాదవ్, మాధవరావు పల్లి గ్రామ సర్పంచ్ సునీత రామ్ చందర్, గ్రామ బీఆర్ ఎస్ అధ్యక్షుడు రోడ్డ కృష్ణ , టీఆర్ఎస్ నాయకులు శేఖర్ ,గురువయ్య ,వెంకటయ్య, సురేందర్ రెడ్డి, నరసింహ ,కురుమయ్య, మద్దిలేటి, ప్రతాప్ రెడ్డి, రామ్ చందర్‌లు పాల్గొన్నారు.

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే : చిన్నారెడ్డి

వనపర్తి రూరల్ : రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేని మాజీ ఎమ్మెల్యే చిన్నారెడ్డి జోష్యం చెప్పారు. గురువారం పాదయాత్ర పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెంటన్న యాదవ్ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగత్ పల్లి, మనిగిల్ల , పెద్దమందడి గ్రామాల మీదుగా యాత్ర పెద్ద ఎత్తున సాగిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే గృహ నిర్మాణానికి రూ. ఐదు లక్షలు, ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తామని పేర్కొన్నారు. పెద్దమందడిలో 20 మంది టీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరినట్లు పేర్కొన్నారు. ఈ యాత్రలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, జిల్లా మత్స్యకార కమిటీ అధ్యక్షుడు యాదయ్య జిల్లా నాయకులు యపర్ల రామ్ రెడ్డి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎం దేవన్న యాదవ్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, జిల్లెల ప్రవీణ్ కుమార్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అంజిరెడ్డి ,మోజర్ల మాజీ సర్పంచ్ మన్యం ,మండల ప్రధాన కార్యదర్శి అతిక్, పెద్దమందడి మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, ఘనపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్, క్యామ బాలరాజ్ ,ప్రభాకర్ రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, శేఖర్ రెడ్డి, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ జీ. రాజు, వహీద్ తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణంతో తొలగిన ఇబ్బందులు



ఆత్మకూరు : మండలంలోని రేచింతల గ్రామస్తులు పట్టుదలతో తమ సౌలభ్యం కోసం వాగుపై కాజ్ వే (బ్రిడ్జి) నిర్మించారు. మండలంలో చివరగా ఉన్న మారుమూల గ్రామం. జనాభా దాదాపు 1,233, గ్రామానికి ఒకవైపు కృష్ణ నది, మరోవైపు ఊక చెట్టువాగు, గ్రామస్తులు, పట్టణ ప్రాంతాల్లోకి చేరుకోవాలంటే మండలానికి మండల కార్యాలయాలు, బ్యాంకు పనులపై వెళ్లాలంటే 25 కిలోమీటర్లు, పట్టణాలకు వెళ్లాలంటే ఇబ్బందికరంగా ఉండేది. బస్సు సౌకర్యాలు అంతగా లేవు. ఈ విషయాన్ని గమనించిన మాజీ సర్పంచ్ కీ.శే మురళీధర్‌రావు మొట్టమొదటిసారిగా దాదాపు 20 ఏళ్ల క్రితం తాత్కాలిక గ్రామంలోని గ్రామస్తులతో చందాలు, ప్రజాప్రతినిధులతో చందాలు వేసి నిర్మించి, పక్కనే నేషనల్ హైవే 44నెంబర్‌కు సమీపంలోని పెబ్బేరుకు దగ్గరగా దాదాపు 8 కిలోమీటర్లు. పూర్వం వేసవిలో మాత్రం అవతలికి పెబ్బేరుకు నడిచి వెళ్లేవారు. ఈ పట్టణానికి వెళ్లేందుకు ఆయన చేసిన కృషి అభినందనీయం. అయితే కొంతకాలం తర్వాత అట్టి బ్రిడ్జి శిథిలం కావడంతో , గ్రామస్తులు రేచింతల పెబ్బేర్ వెళ్లేందుకు పార్టీ ఊకచెట్టు వాగుపై ఉన్న కాజ్ వే బ్రిడ్జి దాదాపు 1000 ఫీట్లు ఉన్నది.దీనిని ప్రభుత్వం నుంచి అందించే పది లక్షలు, గ్రామస్తులు ఒక్కొక్కరూ కొంత , రూ. 60 లక్షలు, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చిన నిధులతో కాజ్ వే నిర్మించారు. ఇక్కడి గ్రామస్తులు ప్రతి శనివారం పెబ్బేరులో జరిగే సంతకు వెళ్తుంటారు. జాతీయ రహదారికి వెళ్లినచో కర్నూలు ప్రాంతాలకు వెళ్లేందుకు ఉపయోగకరంగా మారింది. పట్టణాలకు వెళ్లేందుకు ఈ బ్రిడ్జి ఎంతో ఉపయోగంగా మారిందని గ్రామస్తులు, సర్పంచ్ సరోజ రాఘవేందర్ , ఉప సర్పంచ్, ఎంపీటీసీ అలివేలు బీసన్న, నరసింహ యాదవ్, కుమ్మరి వెంకటన్న, లక్ష్మణరావు, భాస్కర్ తెలిపారు.

ఎస్సీ ధ్రువపత్రాలు జారీ చేయాలని ధర్నా



ఆత్మకూరు : తమకు ఎస్సీ ధ్రువపత్రాలు జారీ చేయాలని మాదాసి కురువ సంఘం ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలోని తాహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాదాసి కురువ(షెడ్యూల్ కులం) మా పూర్వీకులు మా కుల వృత్తి అయిన గొర్రెల కాపరులుగా ఎక్కువ కాలం అడవిలో ఊరికి దూరంగా, సమాజానికి చదువుకు దూరంగా సంచార జీవితం గడుపు తున్నట్లు వివరించారు. మాదాసి కురుమకు బదు లుగా కురువ అనే పేరుతో పిలుస్తారని పేర్కొన్నారు.గతంలో తమ పూర్వీకుల నిరక్ష్యరాస్యత కారణంగా అధికారుల అలసత్వంతో తమ కులానికి కురువ బీసీ బీ, బి11 అని తప్పుడు ధ్రువపత్రాలు జారీ చేసినట్లు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్న ఫలితం లేకపోయిందని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ మెమో నెంబర్ 1268 ఇప్పటికీ అమలు కాకపోవడంతో తమకు మాదాసి కురువ (షెడ్యూల్ కులం) ఇప్పటికే కుల ధ్రువపత్రాలు పొందలేకపోయామని , జాతీయ ఎస్సీ కమిషన్ సిఫార్సు ఆధారంగా జారీ చేసిన మెమో నెంబర్ 1268 ఏపీ రిజిస్ట్రేషన్ యాక్ట్ 204 ఆధారంగా తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 5, జీ.ఓ.ఎంఎస్ నెంబర్ 2, పరిగణలోకి తీసుకొని చట్టప్రకారం మాదాసి కురువ (షెడ్యూల్ కులం) తమకు రాజ్యాంగపరమైన హక్కు కుల ధ్రువపత్రం జారీ చేయాలని కోరారు. అంతకుముందు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలవేసి డప్పులతో తాహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని కార్యాలయం ముందర ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఖానాపూర్ తిరుపతయ్య, కురువ మల్లేష్, కానాపురం మల్లేష్, లక్ష్మయ్య, కడుమూరు బాలరాజు, కుమార్ లింగంపల్లి సత్తి, హైదరాబాద్ మల్లేష్, మోట్లంపల్లి శ్రీను ,లింగన్న, శ్రీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర మేకల దొంగల ముఠా అరెస్ట్

వనపర్తి రూరల్ : అంతర్రాష్ట్ర మేకల దొంగల ముఠాను చిన్నంబావి వనపర్తి ఎక్స్ రోడ్ చిన్నంబావి వద్ద వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా ఆరుగురు నిందితులను పట్టుకుని వారి దగ్గర నుంచి లక్ష రూపాయల నగదును స్వాధీన పరచుకున్నట్లు ఎస్సై ,సీసీఎస్ సీ ఐ శ్రీనివాసచారి బృందం తెలిపారు. ఫిర్యాదుదారుడు శ్రీనివాసులు తండ్రి చంద్రయ్య (20) పెద్దదగడ గ్రామానికి చెందిన ఇతను తన దగ్గర 15 మేకలు ఉన్నాయని మేకలను ప్రతిరోజు మేపడానికి అడవికి వెళ్లి ఇంటిదగ్గర కట్టేసేవాడినని ఆ ప్రాంతం బస్టాండ్ దగ్గరలో ఉందని మేకల రాత్రి కట్టేసానని ఉదయం చూస్తే మేకలు లేవని అదేవిధంగా కొత్తకోట మండలం విలయం తండా కు చెందిన రాత్లావత్ గోపాల్ నాయక్ తండ్రి బోధయ్య(60) అతని 30 మేకలు పోయాయని వీరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయడం జరిగిందని తెలిపారు. నిందితులు ఎరుకలి ఆంజనేయులు తండ్రి వీరన్న, నాసరి కులయప్ప తండ్రి సుంకన్న, మన



పాటిసూరి అలియాస్ సొదయ, ఉలువల రాఘవేందర్ తండ్రి వెంకటస్వామి, గుజ్జుల రమేష్ తండ్రి పుల్లన్నలను పట్టుకున్నట్లు తెలిపారు. కరుణాకర్, ఎం శ్రీను పరారీలో ఉన్నారని తెలిపారు.

పిడుగు పాటుకు మహిళ మృతి



పెబ్బేరు : పిడుగు పాటుకు మహిళా గొర్రెల కాపరి లక్ష్మి (45) మృతి చెందిన ఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం పెంచికలపాడు గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. ఎస్సై జగదీశ్ రెడ్డి అందించిన వివరాల ప్రకా రం.. వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో మెరుపులతో వచ్చిన వర్షంతో వనపర్తి జిల్లా చిట్యాల గ్రామానికి చెందిన వంగూరు లక్ష్మి భర్త వంగూరు బాలయ్య కొడుకు సందీప్‌తో కలిసి గొర్రెల మేపుకోవడానికి పెంచికలపాడు గ్రామ శివారుకు వచ్చారు. మధ్యాహ్న మూడు నాలుగు గం టల ప్రాంతంలో పిడుగు పాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందింది. అదే సమయంలో సమీపంలో ఉన్న భర్త బాలయ్య కొడుకు సందీప్ కూడా అక్కడే ఉన్నారు. ఉరుములు మెరుపులతో ఒకసారిగా చూస్తుండగానే పిడుగు పాటుకు గురై అక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. వంగూరు లక్ష్మి కుమారుడు సందీప్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

నల్ల చెరువులో ..
గుర్తుతెలియని శవం లభ్యం



వనపర్తిరూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని నల్లచెరువులో గురువారం గుర్తుతెలియని శవం లభ్యమైనట్లు ఎస్సై యుగం ధర్ రెడ్డి తెలిపారు. నల్ల చెరువు కట్టపై రోడ్డువేస్తున్న వారు ఈ శవాన్ని గమని ంచారని పేర్కొన్నారు. శవాన్ని బయటకు తీసి జిల్లా ఆసు పత్రిలో ఉంచినట్లు వివరి ంచారు. శవంకోసం ఇప్ప టివరకు ఎవరు కూడా తమ వద్దకు రాలేదని తెలిపారు.

పొట్టి శ్రీరాములు అడుగుజాడల్లో నడవాలి



ఆత్మకూరు : పొట్టి శ్రీరాములు అడుగుజాడల్లో నడవాలని ఆర్యవైశ్య సంఘం నాయకులు అభిప్రాయపడ్డారు.గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం వాసవీ,అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పొట్టిశ్రీరాములు మహాత్మాగాంధీ అడుగుజాడల్లో నడిచి దేశం కోసం పోరాడి అమరజీవిగా నిలిచారన్నారు. ఆర్యవైశ్యులు ఆయన అడుగు జాడల్లో నడవాలనిఆకాంక్షించారు. ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉండి అందరికీ ఆదర్శంగా నిలువాలన్నారు. అనంతరం అనాథలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ రీజియన్ చైర్మన్ , వనపర్తి ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లాఅధ్యక్షులు రాముని నీలేష్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులువంగా బాలకృష్ణ, వాసవీ క్లబ్ అధ్యక్షులు సూరం పల్లి నవీన్, మండల అధ్యక్షుడుకట్టచంద్రశేఖర్, ఆవోపాఉపాధ్యక్షులు ప్రవీణ్ పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలు పరిష్కరించాలి

- ఏపీఎంకు సమ్మె నోటీస్



కొత్తకోట : వీవోఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం కొత్తకోటలో మూడు రోజులు పాటు వీవోఏలు విధులను బహిష్కరించి టోకెన్ సమ్మె నోటీస్‌ను ఏపీఎం శ్రీనివాసులుకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వీవోఏల సంఘం అధ్యక్షుడు నర్సింహ మాట్లాడుతూ వీవోఏ ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకు ఆన్లైన్ పనులు అప్పగిస్తూ పని భారం పెంచుతున్నా .. పనికి తగిన వేతనం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వీవోఏలు ఏకమై పారిశ్రామిక విధానాల చట్టం 1947 సెక్షన్22 సబ్ సెక్షన్1 అనుసరిస్తూ మూడు రోజుల పాటు టోకెన్ సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. వీవోఏ సెర్ప్ ఉద్యోగులను గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కనీసం వేతనం రూ.26వేలు ఇవ్వాలని, 10వేల లోపు సాధారణ బీమా, ఆరోగ్య బీమా కల్పించాలని కోరారు. సెర్పు నుంచి ఐడీ కార్డ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామ సంఘం గ్రేడింగ్ తో సంబంధం లేకుండా ప్రతినెల వీవోఏల ఖాతాలో నేరుగా వేతనాలు జమజేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వీవోఏలను సీసీలుగా గుర్తించా లన్నారు. తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీవోఏల సంఘం కార్యదర్శి శ్రీనివాసులు, కోశాధికారి శ్రీలత, సహాయ కార్యదర్శి అరుణ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చిట్టెం సుచరిత జన్మదినం



ఆత్మకూరు : ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సతీమణి, జిల్లా రైతు బంధు సమితి సభ్యులు చిట్టెం సుచరిత జన్మదినాన్ని మక్తల్‌లోని స్వగృహంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు బీఆర్ఎస్ నాయకులు ఆమె జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్‌కట్ చేసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవి కుమార్ , వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీని వాసులు, ఉపాధ్యక్షులు కోటేశ్వర్, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి , రవికుమార్ యాదవ్,గాడి కృష్ణమూర్తి, వేణుగోపాల్ రెడ్డి ,వీరేశలింగం, మాసన్న , పోశన్న ,మోసీన్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని ఒకటో వార్డు రాయిగడ్డలో గురువారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి మా ప్రాంతం కంచుకోట అని అనివార్య పరిస్థితులలో ఇతర పార్టీలకు మద్దతుగా ఉన్నామని, మరోసారి రావుల చంద్రశేఖర్ రెడ్డి ఎమ్మెల్యే కావాలని కోరుకుంటున్నామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన సంక్షేమ పథకాలను వార్డు ప్రజలే సభ్యత్వ నమోదు కోసం వచ్చిన వారికి వివరించారు. రావుల చేసిన పలు సంక్షేమ పథకాలను గుర్తుకు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ , నందిమల్ల అశోక్, ఏ రవి యాదవ్ ,నందిమల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

• మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్



నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన కంటివెలుగు కార్యక్రమం బృహత్తరమైన పథకమని మున్సిపల్‌చైర్మన్ ఎడ్ల నర్సింహగౌడ్ అన్నారు. గురువారం రెండో విడతకంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 18వ వార్డులో కౌన్సిలర్ గోపిశెట్టి శివ ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రామనికి ఆయన ముఖ్యఅతిథిగా రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో బడుగుబలహీన వర్గాల ప్రజలతోపాటు పేదలు ఎవరూ కంటిచూపు సమస్యతో బాధపడుతున్న వారికి కంటివెలుగు పథకం రూపకల్పన చేయడం జరిగిందని వారు గుర్తు చేశారు. వైద్యులు కంటి వెలుగులో భాగంగా బాధ్యతగా విధులు నిర్వహించి పేదలకు సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గోపిశెట్టి, శివ, రమేష్‌రావు, వార్డు ఆఫీసర్ బాబు, ఆర్పీ అర్షియా తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవ తెలంగాణ- కోడేరు

మండల పరిధిలోని సింగాయిపల్లి గ్రామానికి చెందిన బోడ శివయ్య అనా రోగ్యంతో బాధపడుతు మరణించారు. విషయాన్ని తెలు సుకున్న ఎన్ వి ఫౌండేషన్ చైర్మన్ నక్క వేణు గోపాల్ యాదవ్ వారి కుటుంబాన్ని పరామర్శిం చారు. ఆ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చి రూ. 5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తీగలపల్లి సర్పంచ్ శివారెడ్డి, వార్డు మెంబర్ ఆంజ నేయులు, శివయ్య, ఎం కృష్ణయ్య , ఎన్ మల్లేష్, ఎస్ రాముడు గారు, రామచందర్ గారు, రవి పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ- వంగూరు

డీసీసీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గువ్వ శివశంకర్ ఆధ్వర్యంలో టీఎస్‌పీఎస్సీ ఉద్యోగుల పరీక్ష ప్రశ్నా పత్రం లీకేజీని నిరసిస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్‌విగ్రహం వద్ద రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ మండల నాయకులు మాట్లాడుతూ.. ప్రశ్నా పత్రం లీకేజీ ముమ్మాటికి తెలంగాణ ప్రభుత్వం వైఫల్యమేనని అన్నారు. ప్రభుతాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కష్టపడి చదువుకున్న యువత జీవితాలతో చెలగాటం ఆడుతున్న రాష్ట్ర ప్రభుత్వ మాయ మాటల గారడిని నమ్మవద్దని అన్నారు. చదువుకున్న యువత మేలుకొని కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల, వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య, మండల యువజన కాంగ్రెస్ నాయకులు గువ్వ శ్రీశైలం, పుల్లయ్య శివాజీ, ఉపేందర్, నాగరాజు, గణేష్, పాండు, బాలయ్య, రాములు, రామస్వామి, సోషల్ మీడియా కో -ఆర్డినేటర్ నారామోని చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి 30 క్వింటాళ్ల బియ్యం వితరణ

• ఆలయ చైర్మన్ కందూరు సుధాకర్



నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

మండలంలోని రంగాపూర్‌లోని ఉమామహేశ్వర క్షేత్రానికి బల్మూరు వాస్తవ్యులు మేడిపూరు మల్లేశ్వర్ వారి ధర్మపత్ని ఇందిరా ఉమామహేశ్వర క్షేత్రంలో ప్రతిరోజూ నిర్వహించుచున్న నిత్యాన్నదానానికిగాను సుమారు ఒక లక్ష నలభై నాలుగు వేలు విలువగల బియ్యాన్ని విరాళంగా ఇచ్చి వారి దాతృత్వాన్ని చాటుకున్నారని ఆలయ చైర్మన్ కందూరు సుధాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ అభివృద్ధి భాగంలో తమ వంతు సహకారం ఉండాలని భావించి విరాళాన్ని ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. క్షేత్రం అభివృద్ధి చెందిన తర్వాత తెలుగు రాష్ట్రాల నుంచే కాక కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర నుంచి భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నవారికి ప్రతినిత్యం అన్నదానం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసులు, అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మనస్థాపానికి గురై యువకుడి మృతి

నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని మరికల్ గ్రామానికి చెందిన దాసరి యాదగిరి (24) యువకుడు ప్రేమించిన అమ్మాయి తల్లి, అక్క తన పెదనాన్న ఇంటికి వచ్చి చితకబాది నానా బూతులు తిట్టి చావకూడదా అని అన్నందుకు మనస్థాపానికి గురై చెట్టుకు తాడుతో ఉరివేసుకొని చనిపోయిన సంఘటన మండలంలోని మరికల్‌లో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సైరాము తెలిపిన వివరాలు.. మండల పరిధిలోని మరికల్‌కు చెందిన దాసరి యాదగిరి అదే గ్రామానికి చెందిన ఎస్సీ తన కులానికి చెందిన అమ్మాయిని ప్రేమించాడని అమ్మాయి తల్లికురువమ్మ, అక్క చెన్నమ్మ బుధవారం రాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలో అబ్బాయి పెద్దనాన్న కురుమయ్య ఇంటికి పిలిచి చితకబాది, నానా బూతులు తిట్టి, నీవు చావకూడదా అని అన్నందుకు మనస్థాపానికి గురై గురువారం ఉదయం ఐదుగంటల ప్రాంతంలో పెదనాన్న వ్యవసాయ పొలంలోనికి వెళ్లి చెట్టుకు తాడుతో ఉరివేసుకొని మృతి చెందాడని ఎస్సై రాము తెలిపారు. మృతుడికి తల్లిదండ్రులు లేరని, అన్న దాసరి రమేష్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రేపు బ్యాంక్ లోక్ అదాలత్

నవ తెలంగాణ -కందనూలు

ఈనెల 18న బ్యాంక్‌లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జీ. సబితా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 10: 30 గంటలకు స్థానిక సీనియర్ సివిల్‌జడ్జి కోర్టు ఆవరణలో యూనియన్‌బ్యాంక్, ఇతర బ్యాంక్‌లలోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు. బ్యాంక్ లావాదేవీలకు సంబంధించిన కక్షిదారులు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోదలచిన వారు ఈ లోక్ అదాలత్‌కు హాజరు కావాలని తెలియజేశారు. ఇరువురు కక్షిదారులకు ఆమోదయోగ్యమైన మార్గంలో కేసుపరిష్కరించుకోవచ్చని ఆమె తెలియజేశారు. బ్యాంక్ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రేపు ఉద్యోగమేళా

నవతెలంగాణ- కందనూలు

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం ఆధ్వర్యంలో సుశ్రుత ఇన్నొటెక్ ప్రాజెక్ట్, ఇన్నో వ్యాల్యూట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ట్రైనింగ్ హైదరాబాద్ వారి ద్వారా 150మంది ఉద్యోగ ఖాళీల భర్తీకి ఉద్యోగమేళ శనివారం ఉదయం 10గంటల నుంచి నిర్వహించనున్నారు. ఆసక్తిగల పదోతరగతి చదివిన వారు 18 -28 సంవత్స రాల లోపు నిరుద్యోగ అభ్యర్థులు సుశ్రుత ఇన్నొటెక్ ప్రాజెక్టలో నేరుగా ఉద్యోగం కల్పించనున్నారు. ఉద్యోగమేళ నేషనల్ ఐటీఐ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆర్టీసీబస్టాండ్ నాగర్‌కర్నూల్‌లో నిర్వహించనున్నారు. ఎన్నికైన అభ్యర్థులకు నెలకు రూ.15వేల జీతం ఇవ్వనున్నారు. వివరాలకు 988546 2005 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

ఎల్‌వోసీ లెటర్ అందజేత



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని పెద్దకారుపాముల గ్రామానికి చెందిన శరత్‌బాబు అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధితుడి కుటుంబ సభ్యులు పరిస్థితిని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి వివరించగా వారు స్పందించి మెరుగైన వైద్యంకోసం సీఎంఆర్ ఎఫ్ నిధుల కింద రూ. లక్షా ఎల్‌వోసిని మంజూరు చేయించి గురువారం ఎమ్మెల్యే గృహంలో వారి కుటుంబసభ్యులకు అందజేశారు. తమ వినతిని మన్నించి రూ. లక్షా ఎల్‌వోసిని మంజూరు చేయించినందుకు సీఎం కేసీఆర్‌కు, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డికి బాధిత కుటుంబసభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఐకేపీ, వీవోఏలకు రూ. 26వేల వేతనమివ్వాలి

• సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు



నవ తెలంగాణ- కందనూలు

రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల్లో పనిచేస్తున్న ఐకేపీ వీవోఏలకు కనీస వేతనం రూ. 26 ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు టోకెన్ సమ్మె నిర్వహిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కులో నిర్వహించిన ధర్నా సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ ఐకేపీ ఉద్యోగుల సంఘం సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మార్చి 16, 17, 18 తేదీల్లో టోకెన్ సమ్మెకు పిలుపు ఇచ్చారని తెలిపారు. మొదటి రోజు టెంట్ వేసుకొని సమ్మె శిబిరం ప్రారంభించామన్నారు. ఆయన ప్రసంగిస్తూ ఐకేపీ, వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనాలు రూ.26వేలు అమలుపరచాలని, ఐడీ కార్డులు గుర్తింపు కార్డులు, డ్రస్సులు ఇవ్వాలని ఆన్లైన్ పద్ధతిని ఉపసంహ రించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయక పోవ డంతో సరైన ఆహారం లేక పోషకాహార లోపంతో బాధలు పడుతున్నారని, విద్యా వైద్యం పెరిగిన ధరల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని తెలిపారు. ప్రభుత్వం గతంలో రూ. 10వేలు ఇస్తామని ప్రభుత్వం మోసం చేసిందని, కేవలం రూ. 3900 వేతనం ఇస్తూ శ్రమ దోపిడీకి పాల్ప డుతుందని, ఆన్లైన్ పనితో తీవ్రమానసిక ఇబ్బందులకు గురై వీవోఏలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, తక్షణమే జీతాలు పెంచి ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూ పించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ, వీవోఎలా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజకుమార్, జిల్లా అధ్యక్షురాలు సుమలత, జిల్లా ఉపాధ్యక్షురాలు సుమతి, నరసింహ, దేవయ్యగౌడ్, కురుమయ్య, రామస్వామి, సుశీల, చెన్నమ్మ మాధవి, వసంత, బద్రి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ కుటుంబ సభ్యులకే పదవులు

• మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి

నవతెలంగాణ - తిమ్మాజీపేట

12 వందల మంది అమరుల త్యాగాలతో వచ్చిన తెలంగాణలో సీఎం కేసీఆర్ కుటుంబ సభ్యులకే పదవులు ఫలితాలు దక్కాయని మాజీమంత్రి కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగం జనార్దన్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎదిరేపల్లిలో గురువారం హత్‌సేహత్ జోడో యాత్ర కార్యక్రమంలో భాగంగా మాజీమంత్రి నాగం జనార్దన్ రెడ్డితో పాటు ఆయన కుమారుడు నాగం శశిధర్ రెడ్డి మండల నాయకులతో కలిసి గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టి పదేళ్లు కావస్తున్న ఏ ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. నాలుగు లక్షల డబుల్ బెడ్ రూములు నిర్మిస్తామని చెబుతున్న ప్రభుత్వం ఇంతవరకు ఎంతమందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించిందో చెప్పాలన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఒకే విడతలో రుణమాఫీ చేసిందని ఆయన గుర్తుచేశారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 2 లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు. ఇప్పటికీ గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కట్టిన ఇందిరమ్మ ఇండ్లే ఉన్నాయన్నారు. ఇందిరాగాంధీ ప్రధానమంత్రి ఉన్న సమయంలో భూస్వాముల నుంచి భూములు తీసుకొని పేదలకు పంచి ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిం దన్నారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 5 లక్షల రూపాయలతో పక్కా ఇల్లు నిర్మిస్తామని, అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్‌కార్డులు, పెన్షన్లు ఇస్తామని ఆయన హామీఇచ్చారు. హత్‌సే హత్ జోడయాత్రలో నియోజ కవర్గంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుం టామన్నారు. నాగం శశిధర్ రెడ్డి, మండల నాయకులు స్థానిక కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి సమస్యలను తెలుసుకున్నారు. ఎదిరేపల్లి తాండకు వెళ్లి గిరిజనులతో మాట్లాడారు. యువకులు తాండవాసులు తమకు తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నామని నాగం దృష్టికి తీసుకోవచ్చారు. స్పందించిన ఆయన సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ ఈఈ తో ఫోన్లో మాట్లాడారు. నేడు శుక్రవారం బోర్ వేయించి తాగునీటి సౌకర్యం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగం శశిధర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి అర్థం రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లయ్యగౌడ్, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు దానం బాలరాజ్, పీసీసీ సభ్యులు బాలగౌడ్, పాండు, మండల అధ్యక్షుడు వెంకటరామరెడ్డి, యూత్ జిల్లా కార్యదర్శి మల్లేష్, నాయకులు నాగసాయిలు, మాధవులు, నరేందర్‌రెడ్డి, సహదేవ్, భీముడు, శ్రీశైలం పాల్గొన్నారు.



డిగ్రీ కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్

నవతెలంగాణ- బిజినేపల్లి

మండలంలోని పాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ప్రిన్సిపల్ డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు. కళాశాలలోని మహిళా సాధికారత విభాగం వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలెం సర్పంచ్ శ్రీమతి గోవిందు లావణ్య, మార్కెట్‌యార్డ్ చైర్మన్ గంగనమోనికిరణ్, ఎంపీటీసీ మంగి విజయ్, పులేందర్‌రెడ్డి హాజరయ్యారు. వీరు రిబ్బన్‌కట్‌చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల నుంచి 12టీంలు పాల్గొని రకరకాల వంటకాలను, తెలంగాణ వంటకాలను స్వయంగా తయారు చేసుకొని వచ్చారు. అతిథులందరూ వంటకాలను రుచిచూసి విద్యార్థులను మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కృష్ణయ్య, రాధాకుమారి,సుష్మ, స్వప్న, నాగరాజు, రామ కృష్ణ, నాగలింగం, యాదగిరి, రమేష్, హమీద్, పాండు, రవి కుమార్, మహేష్, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.



శిశువులకు అంగన్వాడీ కేంద్రాలు సురక్షితం



నవతెలంగాణ -తాడూర్

అంగన్‌వాడీ కేంద్రంలో చక్కటి పోషకాహారం ఇస్తున్నామని, గర్భిణులకు రోజు భోజనాలు గుడ్డుతోపాటు పోషకాహారం అందిస్తున్నామని అంగన్వాడీ జిల్లా డీడబ్ల్యూ వెంకటలక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని అల్లాపూర్‌లో అంగన్వాడీ సెంటర్ సెక్టార్ మీటింగ్‌లో మాట్లాడుతూ.. అంగన్వాడీ సెంటర్లు చక్కగా నడుస్తున్నాయని, పిల్లలను ఆటపాటలతో అలరిస్తున్నారని సెంటర్లో పిల్లలకు మంచి పోషకాహారం అందిస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో సర్వేచేసి పిల్లలని అంగన్వాడీ సెంటర్లకు తీసుకురావాలని అంగన్వాడీలో పిల్లలకు చక్కటి ఆటవస్తువులు ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా భోజనానికి సంబంధించిన కూరగాయలు అంగన్వాడీలో గార్డింగ్‌చేసి పండిస్తున్నామన్నారు. వేసవికాలం కావడంతో పిల్లలపై తగిన శ్రద్ధ తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద వెల్ఫేర్ అసోసి యేషన్ అధ్యక్షుడు జివి రామకృష్ణ, సీడీపీవో సంగీత, సూపర్వైజర్ వనజ, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

నాటు సారా తయారుచేస్తే చర్యలు తప్పవు

• కొల్లాపూర్ ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు

నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

గ్రామాలలో, తాండాలలో నాటుసారా తయారుచేసిన, వాటికి సంబంధించిన సామాగ్రిని అమ్మిన, ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తప్పవని కొల్లాపూర్ ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు అన్నారు. గురువారం మండల పరిధిలోని మారేడు దిన్నే తాండ, చంద్రబండ తండా, యాపట్ల తండా మరియు ముక్కుడి గుండం తండాలలో మహబూబ్‌నగర్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది, నాగర్ కర్నూల్ డీఎఫ్‌టీ సిబ్బంది, కొల్లాపూర్ ఎస్‌హెచ్‌వో సిబ్బంది ఆకస్మిక దాడులు చేశారని కొల్లాపూర్ ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు తెలిపారు. ఈ దాడులలో 650 లీట ర్ల బెల్లం పాకాన్ని ధ్వంసం చేసినట్లు, 40 లీటర్ల నాటు సారాను స్వాధీనపరచకొని 8 మందిపై కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాటు సారాకు సంబంధించిన సామాగ్రిని అమ్మిన, నాటూ సారాను తయారుచేసిన, వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ దాడులలో సీఐ రఘునాథ్‌రెడ్డి, ఎస్ఐలు శంకర్, రాజ, ఎక్సైజ్ సిబ్బంది రవి, చిన్నగౌడ్, దశరథం, వెంకటేశం, నారియానాయక్ తదితరులు పాల్గొన్నారు.



బీఎస్పీతోనే బడుగులకు రాజ్యాధికారం

• రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ- తెలకపల్లి

బహుజన సమాజ్ పార్టీతోనే బడుగు, బలహీన, అణగారిన వర్గాలకు రాజ్యాధికార సమానత్వం సాధ్యమని తెలంగాణ రాష్ట్ర బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని జమిస్తాపూ ర్, కారువంగా, నడిగడ్డ, గట్టురాయిపాకుల, గౌతంపల్లి, తెలకపల్లి, పెద్దపల్లి, బొప్పల్లి తదితర గ్రామాలర్లో వారు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రజల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం కేసీఆర్ నెరవేర్చలేదని విమర్శించారు. రాబోయే రోజుల్లో బహుజనులదే రాజ్యాధికారమని ఆదరించి గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుపుల రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి కుమార్, అసెంబ్లీ అధ్యక్షుడు పృథ్వీరాజ్, జిల్లా ఇన్చార్జ్ అంతటి నాగన్న ఉమ్మడి జిల్లా కో-ఆర్డినేటర్ రాములమ్మ మహిళా నాయకులు మండల అధ్యక్షుడు రెడ్డపాకుల శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఆస్పత్రిలోనే సురక్షితమైన కాన్పులు..

• జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె సుధాకర్‌లాల్



నవతెలంగాణ - అచ్చంపేటరూరల్

ప్రభుత్వ ఆస్పత్రిలోనే మహిళలకు సురక్షితమైన కాన్పులు జరుగుతాయని జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె సుధాకర్ లాల్ అన్నారు. గురువారం అచ్చంపేటలోని కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌లో డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ప్రైవేట్ ఆస్పత్రుల వైద్యులకు, ఆరోగ్య కార్యకర్తలకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి గర్భిణులకు 12 వారాలలోపు నమోదు చేయాలని, రక్తహీనతను నివారించడానికి ప్రతి గర్భిణులకు రెండు న్యూట్రిషన్ కిట్లు ఇప్పించాలని, అధిక ధరలు వసూలు చేయొద్దని, అవసరమైన శస్త్రచికిత్స కాన్పులు చేయాలని ఆస్పత్రుల నిర్వాహకులకు సూచలు చేశారు. ప్రతినెల శస్త్రచికిత్స కాన్పులకు సిజేరియన్ సెక్షన్‌ఆడిట్ నిర్వహిస్తామని తెలియజేశారు. అచ్చంపేట డివిజన్ పరిధిలో ఫిబ్రవరి మాసంలో 226కాన్పులు జరిగాయని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలోనే కాన్పు అయ్యేవిధంగా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డాక్టర్ తారా సింగ్, ఆస్పత్రి సూ పరింటెండెంట్ డాక్టర్ కృష్ణ, ప్రైవేట్ ఆస్పత్రి వైద్యులు, ప్రాథమిక ఆరోగ్య కేం ద్రాల వైద్యులు, పరిరక్షణ సిబ్బంది, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ- కోడేరు

మండల కేంద్రానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికుడు మైబుసు ఇటీవలే ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న డీఎల్ ఆర్‌ట్రస్ట్ నిర్వాహకులు దూ రెడ్డి రఘువర్ధన్ రెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ. 5వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..పంచాయతీ కార్మికుడిగా పనిచేస్తున్న మైబుసు ప్రమా దవశాత్తు మృతిచెందడం చాలా బాధాకరమని, భవిష్యత్‌లో వారి పిల్లలకు డీఎల్‌ఆర్ ట్రస్ట్ అండగా ఉంటుందని ఆయన భరోసా కల్పించారు. అనం తరం ప్రమాదవశాత్తు బైక్‌పై నుంచి పడిన ఆది కిరణ్ కుమార్‌ను పరా మర్శించారు. సర్పంచ్ వెంకటస్వామి, గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం, యాపట్ల శేఖర్‌యాదవ్, యాపచెట్టు లాలు, లక్ష్మణ్, దర్గయ్య, గోపాల్ తదితరులు ఉన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండలంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఇంటర్ రెండోరోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు చీఫ్ సూపరిడెంట్ అన్నపూర్ణ తెలిపారు. ఈ పరీక్షలకు 104మంది విద్యార్థులకు గాను 103 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా ఒకరు గైర్హాజరయ్యారని తెలిపారు. ఈ పరీక్షలకు స్థానిక ఎస్సైశంషోద్దీన్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

వనరులను రక్షించుకుందాం

• యంగ్ ఎర్త్ లీడర్ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి



నవతెలంగాణ -బల్మూరు

డైరెక్టర్ అఫ్‌స్కూల్ ఎడ్యుకేషన్ తెలంగాణ ప్రభుత్వం కౌన్సిల్‌ఫర్ గ్రీన్ రివాల్యూషన్ వారి సౌజన్యంతో మండలంలోని కొండనాగుల ఉన్నత పాఠశాలలో యంగ్ ఎర్త్‌లీడర్ అంశంపై అవగాహన నిర్వహించారు. ఈ సమావేశంలో కౌన్సిల్‌ఫర్ గ్రీన్ రివాల్యూషనరీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాయి, భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఆరు జిల్లాలో చేస్తున్న యంగ్ ఎర్త్‌లీడర్ పైలట్ ప్రాజెక్టులో భాగంగా జిల్లా విద్యఅధికారి సహకారంతో జిల్లాలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల అచ్చంపేట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండనాగులలో యంగ్ ఎర్త్‌లీడర్ అనే అంశంపై విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అవగాన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూమిపై ఉన్న ప్రతి వస్తువును రక్షించుకోవాల్సిన బాధ్యతమనందరిపై ఉంద న్నారు. మన వనరులను రక్షించుకొని భావితరాలకు అందించేవిధంగా ఉం డాలన్నారు. జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. భూ కాలుష్యాన్ని గాలి కాలుష్యాన్ని, నీటి కాలుష్యాన్ని నివారించడానికి తమవంతు కర్తవ్యంగా నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్‌ఫర్ గ్రీన్ రివాల్యూషన్ ప్రోగ్రాం ఆఫీసర్ శివ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయు లు హేమ్లాల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండనాగుల ప్రధానోపాధ్యా యులు విష్ణుమూర్తి, రఘునాథ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు వ్యక్తి మృతి

నవతెలంగాణ -కందనూలు

ఘటన లింగసానిపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన కథనం ప్రకారం బిజినపల్లి మండల పరిధిలోని లింగసానిపల్లి గ్రామానికి చెందిన మేకల బాలకృష్ణ (22) అనే యువకుడు రోజువారిగా గురువారం ఉదయం గొర్రెలను తీసుకొని మేత కొరకు గ్రామ శివారులోని పంట పొలాల్లోకి వెళ్లాడు. ఒక్కసారిగా సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం రావడంతో గొర్రెలను చెట్ల కిందికి పంపించి వర్షం నుంచి పక్కనే ఉన్న చెట్టు దగ్గరకు వెళుతుండగా అకస్మాతంగా పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు.

పిల్లల్లోని సృజనాత్మకతను వెలికి తీయడానికే అంగన్‌వాడీ కేంద్రం

ఊట్కూర్: పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను బయటికి తీయడానికి అంగన్వాడీ సెంటర్లు ఉపయోగప డతాయని సర్పంచ్ సావిత్రమ్మ, ఐసీడీఎస్ సూపర్వైజర్ గీత అన్నారు. గురువారం మండల పరిధిలోని పంచాయతీ భవనం వద్ద ఉన్న అంగన్వాడీ సెంటర్ ఆధ్వర్యంలో ప్రీస్కూల్ ప్రగతి మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సెంటర్ పిల్లలు కల్చరల్ యాక్టివిటీ నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గీత, వైష్ణవి , ఎంపీ టీసీ హనుమమ్మ, గోవర్ధన్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లుయశోద, మాణిక్యమ్మ, భాగ్యమ్మ, శ్వేత, ఆయాలు మారెమ్మ, శాంతమ్మ, ఎల్లమ్మ, రాజేశ్వరి పాల్గొన్నారు.



విగ్రహాల ఏర్పాటుకు ఆర్థిక సహాయం



నర్వ: మండలంలోని రాయికోడ్‌లో ఏప్రిల్ 11న ఏర్పాటు చేయనున్న సావిత్రిబాయి పూలే, జ్యోతిరావు పూలే, విగ్రహాల ఏర్పాటుకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వి మహేశ్వర్ రెడ్డి రూ. 35 వేలు విలువ చేసే మెట్లు,గ్రిల్స్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. బీజేపీ మండల అధ్యక్షుడు ఎం రవీందర్‌రెడ్డి తమవంతు ఆర్థిక సాయంగా రూ.5వేలు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాణ కమిటీ సభ్యులు పి రవికుమార్, రవికుమార్, ఎం శంకర్, మ్యాతరి గోపాల్, కందుకూరి చింటూ, టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు -మనబడి పనుల పరిశీలన

నవతెలంగాణ -ఉండవల్లి

మండలంలోని మద్దూరులో మనఊరు -మన బడికింద జరిగిన అభివృద్ధి పనులను మండల విద్యాధికారి శివప్రసాద్ పరిశీలించారు. గురువారం పాఠశాల సందర్శించి అక్కడ జరిగిన పనులను విద్యాభివృద్ధి భోజనాలు వంటి అంశాలపై పాఠశాల ప్రధానోపాధ్యాయుల్ని అడిగి తెలుసు కున్నారు. ఏడు తరగతులు ఉన్న పాఠశాలలోనూ విద్యార్థుల సంఖ్య పెరిగిన ఉత్తీర్ణత శాతం పూర్తిస్థాయిలో రావాలని వారు తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామ్మూర్తి, విద్యాకమిటీ చైర్మన్ రాముడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల సూచనలు పాటించాలి



నవ తెలంగాణ- ఊట్కూర్

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలు అధికారుల సూచనలు సలహాలు పాటించి పనులు చేస్తే గిట్టుబాటు కూలి వస్తుందని ఈసీ శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల పరిధిలోని అమీన్పూర్, పగిడిమారి, ఒబ్లాపూర్ గ్రామాల్లో కొనసాగుతున్న ఉపాధిపనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడుతూ.. పనిచేసే విధానం గురించి కూలీలకు అవగాహన కల్పించారు. అధికారులు సూచనల మేరకుపనులు చేసి అధికకూలి రేటు కూలీలకు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మెట్లు కూలీలు తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



నవ తెలంగాణ- నర్వ

మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి సతీమణి ఉమ్మడి జిల్లా రైతుసమన్వయ సమితి సభ్యురాలు చిట్టెం సుచరిత జన్మదిన వేడుకలలో మండల నాయకులు పాల్గొన్నారు. మక్తల్‌లోని వారి నివాసంలో ఎమ్మెల్యే దంపతులతో కలిసి కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మిఠాయిలు పంచారు. జన్మదిన వేడుకలలో మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, మండల నాయకులు దండు అయ్యప్ప, ఆయా గ్రామాల సర్పంచ్‌లు వివేకానంద రెడ్డి, శివన్న, బీఆర్ఎస్‌నాయకులు, గడ్డం నర్సింహులు, శ్రీకాంత్, బొజ్జన్న రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలపై సమ్మె

నవతెలంగాణ- ధరూర్

తెలంగాణ ఐకేపీ వీవోఏ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వీవోఏల సమస్యలపై 16, 17, 18 మూడు రోజుల టోకెన్ సమ్మెచేయాలని నిర్ణయించింది. అందులో భాగంగా వీవో ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు డ్యామ్ అంజి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో వీవో ఏలందరూ పాల్గొని మొదటిరోజు సమ్మెను విజయవంతం చేశారు. సమ్మెలో పాల్గొన్న సభ్యులు తిమ్మప్ప, రాధమ్మ శ్రీనివాసులు, సురేష్, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు కాడెద్దు మృత్యువాత

నవ తెలంగాణ -బల్మూరు

గురువారం సాయంత్రం వీచిన అకాల ఈదురుగాలి.. ఉరుములు మెరుపుల వానకు, పిడుగుపడి కాడేద్దు మృత్యువాత పడిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల ప్రకారం మండల పరిధిలోని రామ్‌నగర్ కాలనీకి చెందిన గోపాల్‌నాయక్ అనే రైతుకు చెందిన కాడెద్దు మృత్యువాత పడగా, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ఉదయం తన వ్యవసాయ పొలంలో రెండు ఎద్దులను కట్టేసి వచ్చినట్లు తెలిపారు. సాయంత్రం మూడు గంటల సమయంలో వచ్చిన ఉరుములు మెరుపులు వానలకు పిడుగుపడి కాడెద్దు చనిపోయినట్లు తెలిపారు. ఎద్దు విలువ సుమారు రూ. 50వేల వర కు ఉంటుందని బాధిత రైతు తెలిపారు. సంబంధిత అధికారులు నాయకులు, ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.

అధ్వానంగా అయిజ, పులికల్ రోడ్డు: కాంగ్రెస్

నవతెలంగాణ- అయిజ

అయిజ పట్టణ కేంద్రం నుంచి మేడికొండ పులికల్ మీదుగా నాగుల్ దిన్నె వరకు గల రోడ్డు గత పది సంవత్సరాలుగా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో విపరీతమైన గుంతలు పడి అధ్వానంగా మారి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని రాష్ట్ర ఓబీసీ కాంగ్రెస్ నాయకులు మాస్టర్ షేక్షావల్లి ఆచారి ఆరోపించారు. పలుమార్లు ధర్నాలు రాస్తారోకోలు చేసినా పట్టించుకోకుండా ప్రతిపక్ష పార్టీ నాయకులపై కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని విమర్శించారు. ఈ రోడ్డు వెంట వివిధ గ్రామాలు ఉండడంతో ప్రతినిత్యం మండల కేంద్రమైన అయిజకు రాకపోకలు జరుగుతూ ఉం టాయని, మార్గమధ్యలో పలుమార్లు ప్రయాణికులు అదుపుతప్పి ప్రమాదాలు చోటుచేసుకుం టాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే , అధికార ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ కార్యదర్శి మాస్టర్ షేక్షావలి ఆచారి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఉత్తనూరు జయన్న, నాయకులు మద్దిలేటి, పాండురంగరాజు, బస్వరాజు, రవీందర్ సులోచనమ్మ, మైనర్‌బాబు, దేవేంద్ర పాల్గొన్నారు.



పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలోని గురుకుల పాఠశాలలో గురువారం జరిగిన ఇంటర్మీడియట్ సెకండియర్ పరీక్ష కేంద్రాన్ని పేట కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల సంఖ్యను గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దేవసేనను అడిగి తెలుసుకున్నారు. 234 మంది విద్యార్థులకు గాను 229 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ప్రిన్సిపాల్ దేవసేన కలెక్టర్కు తెలిపారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న కంటి వెలుగు



నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

పట్టణంలోని అల్ ఫల స్కూల్లో గురువారం ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్య క్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. రాష్ట్రంలో అంధత్వాన్ని నివారించేందుకు కంటి వెలుగు కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని నిబంధనల మేరకు కంటి పరీక్షలు చేయాలని పేట కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ప్రజలు ఎక్కువగా కంటి సమస్యలతో బాధపడుతున్నారని దాన్ని దూరం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండోవిడత కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. వందరోజుల ఈ కార్యక్రమంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతిరోజూ ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు క్యాంప్‌లో సిబ్బంది అందరూ ఉండాలని అన్నారు. మెడికల్ ఆఫీసర్లకు పలు సలహాలు సూచనలు చేశారు. కంటి శిబిరానికి వచ్చిన వారి వివరాల నమోదు పరీక్షల నిర్వహణ తదితర అంశాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కంటి పరీక్షలు చేయించుకునే వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఇంతవరకు ఎంతమందికి రీడింగ్ గ్లాసులు ఇచ్చారు ఎంతమందికి స్క్రీన్ చేశారు అన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు. దగ్గర చూపు ఇబ్బంది ఉన్నవారికి అప్పుడే అద్దాలను ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎం అండ్‌హెచ్‌వో డాక్టర్ రామ్‌మనోహర్‌రావు, మున్సిపల్ కమిషనర్ సునీత, వార్డుకౌన్సిలర్ అమిరొద్దిన్, డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు..



నవతెలంగాణ -నారాయణపేట టౌన్/ధన్వాడ

ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై వేరే పార్టీల రాజకీయ పార్టీ నాయకులు గురువారం బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డి సమక్షంలో చేరారు. ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డి వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధన్వాడ మండలంలోని మంది పల్లి గ్రామానికి చెందిన 90మంది కాంగ్రెస్, బీఎస్పీ పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా పేట ఎమ్మెల్యే ఎస్ రాజేందర్‌రెడ్డి గులాబీ కండువాలతో పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి పార్టీలోకి చేరుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం సంక్షేమంలో ముందంజలో ఉందని అన్నారు. రాష్ట్రం సాధించిన బీఆర్ఎస్ పార్టీ వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారని, ఇతర పార్టీలకు తెలంగాణలో తావులేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తప్పిన పెను ప్రమాదం

నవతెలంగాణ- కందనూలు :

నాగర్ కర్నూల్ పట్టణంలో బీసీ సంక్షేమ శాఖ బాలికల వసతి గృహంలో గురువారం ఉదయం పైకప్పు పేచులూడి కింద పడింది. ఈ ప్రమాదాన్ని ముందే ఊహించి విద్యార్థులను ఇతర రూములకు తరలించడం ద్వారా పెద్ద ప్రమాదం తప్పిందని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్ తెలిపారు. గత పది రోజుల కిందనే వసతి గృహాన్ని తనిఖీ చేసి భవన స్థితిగ తులను పరిశీలించి ఆ రూమ్‌లో నుంచి విద్యార్థులను వేరే రూమ్ లోకి మార్చ డం జరిగిందని తెలిపారు. విద్యార్థులను ఎవరిని కూడా ఆ రూమ్ లోకి వెళ్లనీ యడం లేదని, గతంలో చదువుకొని వెళ్లిపోయిన విద్యార్థుల పాత పుస్తకాలు మాత్రమే గదిలో ఉన్నట్లు పేర్కొన్నారు. గురువారం ఆయన ఏఈ శ్రీని వాసులతో కలిసి పరిశీలించారు. గదుల మరమ్మతుల నిర్మాణానికి కావలసిన ఎనిమిది లక్షల ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్ ఆమోదంతో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శికి ప్రతిపాదనను పంపనున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఉన్న బీసీ వసతి గృహాల మరమ్మతులకు ప్రతిపాదనలను సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించనున్నట్లు వివరించారు. ఆయనతోపాటు శ్రీధర్, వసతి గృహం వార్డెన్ తదితరులు ఉన్నారు.



ధరూర్ : జోగులంబ గద్వాల్ జిల్లా గద్వాల్ మున్సిపాలిటి పరిధిలోని 5 వార్డ్ లో సాయంత్రం కురిసిన వర్షానికి ఎల్లుక నర్సింహులు ఇంటి ముందు చెట్టు విరిగి ఇంటి పై పడింది. సమయానికి ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. వార్డు కౌన్సిలర్ శారద సురేష్ , కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి జేసీపీ సాయంతో చెట్టు తొలగించారు.

ఊట్కూరు గ్రామ సర్పంచ్ సస్పెండ్

నవ తెలంగాణ- అలంపూర్

మండల పరిధిలోని ఉట్కూరు గ్రామ సర్పంచ్ అయ్యస్వామిని సస్పెండ్ చేస్తూ అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామ సర్పంచ్‌గా ఉండి చనిపోయిన తన తల్లికి సంబంధించిన ఆసరా పెన్షన్ ను తీసుకున్నాడన్న కారణంతో సర్పంచ్ అయ్యస్వామిని సస్పెండ్ చేసినట్లు సూరి తెలిపారు. సర్పంచ్ తల్లి మద్దెల లింగమ్మ 2019 ఫిబ్రవరి 17న మృతి చెందారు. తన తల్లి మృతిచెందిన విషయాన్ని అధికారులకు తెలియ పరచ కుం డా ఆమెకు వస్తున్న పింఛన్ ఎటీఎం ద్వారా విత్ డ్రా చేసి తీసుకున్న ట్లు అధి కారులు గుర్తించారు. దీంతో సర్పంచ్ పదవీ నుంచి అయ్యస్వామిని సస్పెండ్ చేసినట్లు అదనపు కలెక్టర్ ప్రకటించారు.

ముఖ్యమంత్రి అసమర్థతతోనే ప్రశ్నాపత్రాల లీకేజీ

• మాజీ మంత్రి నాగర్ జనార్దన్ రెడ్డి



కందనూలు: ముఖ్యమంత్రి కేసీఆర్ అసమర్థత అవినీతితోనే ఎంతో సమర్థవంతంగా నిర్వహించాల్సిన పరీక్షల ప్రశ్నాపత్రాలు లీకేజీలు కావడంతో వేలాది మంది నిరుద్యోగులు మనోవేదనకు గురవుతున్నారని మాజీ మంత్రి కాంగ్రెస్ నేత నాగం జనార్దన్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 1969 తొలి తెలంగాణ ఉద్యమంలో 369మంది పోలీసుల తూటాలకు బలి అయ్యారని అనం తరం జరిగిన మలిదశ ఉద్యమంలో వేలాదిమంది నీళ్ల నిధులు నియామకాల కోసం తమ ప్రాణాలను త్యాగం చేసి రాష్ట్రాన్ని సాధించుకుంటే అధికారంలోకి వచ్చిన కేసీఆర్ అమరవీరుల త్యాగాలను పక్కనపెట్టి దోచుకోవడం దాచుకోవడం ఎన్నికల్లో ఖర్చు పెట్టి గెలవడమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రుల అవినీతి అక్రమాలు సంబంధించిన చిట్ట ఈడి వద్ద ఉందని వెంటనే వారిపై విచారణ జరిపించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుంద న్నారు. వెంటనే ప్రశ్నాపత్రాల లీకేజీ పై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవినీతి అక్రమాలకు అడ్డాగా మారిన బీఆర్ఎస్ పార్టీని రాబోయే ఎన్నికల్లో ఓడించాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థం రవి, తెలకపల్లి జెడ్పీటీసీ సుమిత్ర, నాయకులు బాలగౌడ్, తిమ్మాజీపేట పాండు తదితరులు పాల్గొన్నారు.

జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి

• సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.వీ రమణ

ధరూరు : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతోన్మాద విధానాలను అవలంబిస్తూ దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టే విధంగా వ్యవహరిస్తుందని అందుకు వ్యతిరేకంగా సీపీఎం కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ప్రజలను చైతన్యవంతం చేసేందుకు జనచైతన్య యాత్రలను చేపడుతు న్నామని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవీ రమణ పేర్కొన్నారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో మార్చి 17 నుంచి 29 వరకు మూడు ప్రాంతాల నుంచి జన చైతన్య యాత్రలు చేపడ్తున్న ట్లు తెలిపారు. గురువారం సీపీఎం జిల్లా కార్యాలయంలో పరంజ్యోతి అధ్యక్షతన సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శులతో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సంక్షేమం మతసామరస్యం ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం కోసం ఈ యాత్రలు నిర్వహిస్తున్నామని 24న నిజామాబాదులో మూడవ జాతను సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు విజయ రాఘవన్ ప్రారంభిస్తారని తెలిపారు. ఈ జాత నిజామాబాద్ నుంచి బయలుదేరి కామారెడ్డి , సంగారెడ్డి , మహబూబ్నగర్, నారాయణపేట జిల్లాల మీదుగా 27వ తేదీ సాయంత్రం ఐదున్నర గంటలకు గద్వాల జిల్లా కేంద్రానికి చేరుకుంటుందని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కా ర్యదర్శి వెంకటస్వామితో పాటు జిల్లా కమిటీ సభ్యులు వీవీ నరసింహ , జీ రాజు, ఏ పరంజ్యోతి , జీకే ఈదన్న ,నర్మద , మండల కార్యదర్శులు బీ. నరసింహ , గంగన్న ,ఆంజనేయులు పాల్గొన్నారు.

ఎకో పార్క్ పనులను పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ -నారాయణపేట టౌన్

మండల పరిధిలోని ఎక్లాస్ పూర్ గ్రామ శివారులో నిర్మించిన ఎకో పార్క్ పనులను కలెక్టర్ గురువారం పరిశీలించారు. జిల్లా ప్రజలు ఎదురుచూ స్తున్న ఎక్లాస్ పూర్ పార్కు పనుల వివరాలను కలెక్టర్ తెలుసుకొని త్వరలో పూర్తిచేసి సందర్శకులకు అందుబాటులోకి వచ్చేవిధంగా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. 2019 సం. మొదలుపెట్టిన ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. జిల్లా అటవీ శాఖఅధికారులు సిబ్బంది ఏర్పాటుచేసిన కంచె నిర్మాణం, పగోడాలు, రహదారి వనాలు, ఇతర థీమ్ పార్కుల ఏర్పాటను కలెక్టర్కు వివరించారు. వన్యప్రాణులకు నీటిని అందిస్తూ, మృత్తిక సంరక్షణకోసం ఏర్పాటుచేసిన పర్కోలేషన్ ట్యాంకులు, సోలార్ బోర్వెల్ పనులను వివరించారు. సందర్శకులను అనుసరించి పార్కు అభివృద్ధి పనులు ఉంటాయని సామాన్య సందర్శకులకు ఆహ్లాదకరమైన నక్షత్రవనం, రాశి వనం, కార్తీక వనం వంటి థీమ్ పార్కులు, అంఫి థియేటర్స్, విద్యార్థులకు పౌరులకు తగిన పర్యావరణ అవగాహన కల్పించేందుకు ఎన్వీ రాన్మెంటల్, ఎడ్యుకేషన్ సెంటర్, అటవీ అభివృద్ధి పనులు జరిగాయని తెలిపా రు. తొందరగా ప్రజలకు అందుబాటులోకి వచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి వీణా వాణి, రేంజ్ ఆఫీసర్ నారాయణ రావు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

నవతెలంగాణ -ఉండవల్లి

మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కార్యనిర్వహణ అధికారి విజయనాయక్ అన్నారు. మండలకేంద్రంలోని నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ఉపాధిహామీ పథకం పనులను నర్సరీలను సందర్శించి అక్కడ కూలీలకు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలోనూ ఉత్తీర్ణతశాతం పెంపొందించేందుకు ఉపాధ్యాయుల కృషి చేయాలని వారు కోరారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి భోజనాలు రుచికరంగా ఉండేటట్లు చూడాలని సూచించారు. మండల కేంద్రంలో జరుగుతున్న రోడ్లపనులను పరిశీలించారు పనులు నాణ్యతగా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అంజిరెడ్డి, మండల పంచాయతీరాజ్ అధికారి పద్మావతమ్మ పంచాయతీ కార్యదర్శి అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్తిపన్ను వసూలు చేయాలి : కమిషనర్



నవతెలంగాణ - అయిజ

అయిజ పురపాలక సంఘం మున్సిపాలిటీకు ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న ఆస్తి పన్ను వసూళ్లపై అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. జిల్లాల్లో మున్సిపాలిటీలు పన్ను వసూళ్లలో పోటీ పడుతున్నాయి. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య ఆస్తిపన్ను వసూలు లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పట్టణంలో తాహసీల్దార్ ఆఫీస్ రోడ్ కు గల రంజిత్ కుమార్‌కు సంబంధించిన షెటర్లకు ఆస్తిపన్ను చెల్లించకపోవడంతో అట్టి షెటర్లకు తాళం వేసి సీజ్ చేయడంతో గురువారం వాటికి సంబంధించిన ఆస్తిపన్ను చెల్లించడం జరిగిందని తెలిపారు. బిల్ కలెక్టర్లు పన్ను వసూలు వేగవంతం చేయాలని సూచించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గాను , బకాయి దారులు పన్నులు ఎక్కువ గల టాప్ వంద లోపు వాటిపై ఎక్కువ దృష్టి పెట్టి మీకు కేటాయించిన బ్లాక్‌లలో ఇంటింటికీ వెళ్లి వారికి ఆస్తిపన్ను వివరాలు తెలిపి పన్ను వసూలు చేయాలని బిల్ కలెక్టర్లకు సూచించారు. మున్సిపల్ మేనేజర్ రాజేష్, సీనియర్ అసిస్టెంట్ వీరేందర్, బిల్ కలెక్టర్లు మహేంద్ర నాథ్, నరేష్, ప్రకాష్, కళ్యాణ్ పాల్గొన్నారు.

కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం



నవతెలంగాణ - అయిజ

మండలంలోని బైనపల్లిలో గురువారం మారెమ్మ దేవర సందర్భంగా ఏర్పాటు చేసిన ఓపెన్ కబడ్డీ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే డా.అబ్రహం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతి భను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు ఉపయోగపడతాయ న్నారు. ప్రతి క్రీడాకారుడు పోటీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రీడా పోటీలకు తమవంతు సహకరిస్తామన్నారు. అంతకుముందు మారెమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, మాజీ సింగల్ విండో చైర్మెన్ రాముడు,సీనియర్ నాయకులు మల్లికార్జున్ రెడ్డి, ఉమేష్‌గౌడ్, రాజపురం రమేశ్, ఆలయ ధర్మకర్త గోవర్ధన్, సర్పంచులు నర్సోజీ, బద్రప్ప, బెంజి మెన్, శివ కుమార్, నరేంద్ర వర్మ, వీరబాబు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

నిఖితది ముమ్మాటికీ హత్యే..

• సమగ్ర విచారణ జరిపించాలి • రీ పోస్టుమార్టం జరిపించాలి

• నిందితులను కఠినంగా శిక్షించాలి • ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ



నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

విద్యార్థిని నిఖితది ముమ్మాటికి ఆత్మహత్య కాదని హత్యా అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆరోపించారు. మన్ననూరులోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని నిఖిత మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలో గురువారం బందును పాటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. విద్యార్థిని నిఖిత హత్యకు కారకులైన వారిని రక్షించేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీసులు ప్రయత్నిస్తున్నా రన్నారు. విద్యార్థిని మృతిపై ఎన్నో అనుమానాలు ఉన్నాయని గాంధీ లేదా ఉస్మానియా ఆస్పత్రి వైద్యులచే రీపోస్టుమార్టం నిర్వహించి, హైకోర్టు సిట్టింగ్ జడ్జిలతో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురుకుల పాఠశాలలో అకృత్యాలు నిత్య కృత్యమయాయని, ఆ అకృత్యాలతోటే విద్యార్థిని నిఖితను హత్య చేశారని ఆరోపించారు. నిఖిత మరణాన్ని తల్లిదండ్రులకుగాని పోలీసులకుగాని తక్షణమే సమాచారం ఇవ్వవల్సిన ప్రిన్సిపాల్ లేదా ఉపాధ్యాయులు గంటల తరబడి కాలయాపన చేయడం, వారిని రక్షించుకునే క్రమంలో జాప్యం చేయడం ఇందుకు నిదర్శనమన్నారు. నిఖితది ఆత్మహత్య కాదు హత్యని మేము ఎక్కడ ఉండి టీవీలు, పేపర్ల ద్వారా చూసి చెప్పడం లేదని సంఘటనలో నేరుగా ప్రత్యక్షంగా చూసి నిర్ధారించుకున్న తర్వాత ఇది ముమ్మాటికీ హత్య అని చెప్తున్నామన్నారు. ఈ ప్రభుత్వానికి దమ్ము ధైర్యం ఉంటే హైకోర్టు సిట్టింగ్ జడ్జి ద్వారా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నిఖిత మృతికి కారకులైన ఉపాధ్యాయురాలు మరో ఉపాధ్యాయుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి రాత్రికి రాత్రే బాలిక శవానికి పోస్టుమార్టం నిర్వహించడం ఏమిటని ప్రశ్నించారు. నిజాలను కప్పిపుచ్చేందుకే పోలీసులు నిందితులను రక్షించేందుకు ప్రయత్నించ డం దారుణమన్నారు. గురువారం అఖిలపక్షంచే నిర్వహించబడుచున్న బందును విచ్ఛిన్నం చేయడానికి అధికార పార్టీ నేతలు తీవ్రంగా శ్రమించారని, బందుకు సహకరించవద్దని కొన్ని వర్గాల వారికి నేరుగా ఫోన్లు చేసి చెప్పడం తమ దృష్టికి వచ్చిందన్నారు. వారికి రాజకీయంగా రానున్న కాలంలో మాల, మాదిగ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల, ప్రజా ఆగ్రహానికి వీరంతా గురికాక తప్పదని హెచ్చరిం చారు. నిఖిత కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నేతలైన తెలంగాణ తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ మోపతయ్య, భాజపా అచ్చంపేట అసెంబ్లీ నాయకులు దేవుని సతీష్ మాదిగ, సీపీఎం పార్టీ జిల్లా నాయకులు ఎల్. దేశ్య నాయక్, ఎస్. మల్లేశ్, అంబేద్కర్ యువజన సంఘం అచ్చంపేట డివిజన్ అధ్యక్షుడు పాతుకుల శ్రీశైలం, కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ రామనాథం, బుద్ధుల అజయ్‌కుమార్ యాదవ్, అకనమని కాశన్న యాదవ్, మహబూబ్ అలీ, ఎమ్మార్పీఎస్ నాయకులు అన్ని పార్టీల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.